# Telugu Jyothi తెలుగు జ్యోతి

A Literary Magazine from The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి సారస్వత పత్రిక

http://www. tfasnj.org  http://www.TeluguJyothi.com  November - December 2014

# Thank You! ...Thank You! ...Thank You!

## To all writers who contributed articles, stories, poems, and cover pictures in 2014

Bhavaraju Bharati
Chintapalli Girija Sankar
Dasika Syamaladevi
Dupati Seshukumaracharulu
Gullapalli Anupama
Kasinadhuni Radha
Diwakar Peri
Rayapudi Jaya
Vaidehi Sasidhar
Yadukulabhushan Tammineni

Dr. Vaddepalli Krishna
Utukuri Vijnan Kumar
Dr. Tanneru Kalyan Kumar
Diwakarla Balachandrika
Dr. Gavarasana Satyanarayana
Dr. Y. V. Ramana
Manohara Boga
Chi. Sarayu Cheemalapati
Madhu Anna
Komaravolu Saroja

B V S Rama Rao
Madhu Rachakulla
Gollapudi Maruthi Rao
Dr. Surya Prakash Ganti
Ramesh Naik
Saroja Krishna
Mamata
Nikhileswar
Dr. Muktevi Bharati

## Cover Page Artists

Turaga Chalam, Bapu

## To all donors who sponsored advertisements

**Dental**
Dental Illuminations
Esthetic Dental Care
Raritan Valley Orthodontics

**Medical**
Internal Medicine Group
Plainsboro Princeton Medical Assoc.
Ravi Chennapragada
Subrahmanyam Ganti
Livinston Pediatrics
Gastromed Healthcare
Simhadri Gupta
Gautami K. Rao
Bayshore Opthalmology LLC

**Accounting**
Balachandar Financial:
Venkaiah Dama
George Joseph (MetLife)
Thevan Theivakumar (NY Life)

**Realtors**
Asha Vikuntam (Century21)
Rajagopal Kanukollu (Century21)
Roopa Nampally (Weichert Realtors)
ASLC

**Travel**
Shanthi Travel
CITIAIR TRAVEL
Krishna Tours & Travel

**Law**
Janetha R. Kancharla

**Jewelry**
SONA Jewelers
Swarna Jewels

**Home improvement:**
Cosmic Stone & Tile

**Indian food/catering**
Suma Foods
Thirupathi BHIMAS Masala

**Car/Driving**
Teachme Driving
AAA Checker
RDS Service Center
SUNOCO (Ram Dronavalli)

**Services**
Balaji Flowers USA

## To those who typed articles

Dasika Rao, Bharati Bhavaraju, Radha Kasinadhuni, Vaidehi Sasidhar
And all writers who typed their own articles!

## For page setting & producing softcopy

Diwakar Peri

## For managing online Telugu Jyothi

Madhu Rachkulla

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome  Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

## PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

*54 Erie Ave, Rockaway, NJ 07866*

# తెలుగు జ్యోతి

సంపుటి: 31 సంచిక: 6

నవంబర్ – డిశంబర్ 2014



**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Srini Gandi***
*208 Margaret Ct, South Plainfield, NJ 07080*
*(732) 221-8017*
*president@tfas.net*

**Vice-President**
***Guru Alampalli***
*23 Harold Ave*
*Edison, NJ08820*
*(732) 277-8870*
*vicepresident@tfas.net*

**Secretary**
***Uma Makam***
*13 Alexis Lane,*
*Edison, NJ 08820*
*(732) 983-1936*
*secretary@tfas.net*

**Treasurer**
***Vasant Naidu Tanna***
*287 Pinelli Drive*
*Piscataway, NJ 08854*
*(732) 319-8155*
*treasurer@tfas.net*

**Annual Events**
***Sreedevi Jagarlamudi***
*(732) 470-7055*
*events@tfas.net*

**Youth Services**
***Bindu Madiraju***
*(732) 609-1836*
*youth@tfas.net*

**Membership Services**
***Vamsi Koppuravuri***
*1 Newburgh Drive,*
*Edison, NJ - 08820*
*(732) 429-4421*
*membership@tfas.net*

**IT Services**
***Madhu Rachakulla***
*(913) 220-9172*
*info@tfas.net*

**Community Affairs**
***Madhu Anna***
*(201)674-5477*
*community@tfas.net*

**Advisors**
***Dr. Ramakrishna Seethala***
***Dr.Suneetha Kanumuri***
**Mr. Rohinikumar Vemula**

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Diwakar Peri**, *Phone (732) 329-3464*
*Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08852 or diwakar.peri@gmail.com*

**Associate Editors: Anantha Sudhaker Uppala** *Production Support*; **Radha Kasinadhuni** *- Essays & Community News;* **Syamaladevi Dasika** *- Stories;* **Dr. Vaidehi Sasidhar** *– Poems.*
**Madhu Anna** *and* **Guru Alampalli** *representing TFAS Board of Trustees.*


## మా మాట

"గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్" అన్నమాట నిరాశావాదంలా వినిపించవచ్చు గానీ ఆలోచిస్తే "ఏవితల్లీ నిరుడు కురిసిన హిమసమూహములు" అనే ప్రశ్న కలగడం సహజం. కాలానికి కొలమానంలేదు. అది నిరంతరం అనంతంగా ముందుకే సాగిపోతుంది.తనలోంచివచ్చిన వాటిని మళ్ళీ తనతోనేతీసుకుపోతుంది, మిగిలి ఉన్న వాళ్ళకి అనుభూతుల్ని, అనుభవాల్ని మిగిల్చి. చూస్తూండగానే మరో సంవత్సరం గడచిపోయింది. తెలుగుజాతికి తలమానికమని మనం చూసుకుని మురిసి పోయిన వాళ్ళు కాలంలో కలిసిపోయారు. ఒకబాపు-రమణ, ఒక అక్కినేని మళ్ళీ వస్తారో రారో కానీ, వాళ్ళ జ్ఞాపకాల్ని, జ్ఞాపికల్ని ముఖ్యంగావాళ్ళు తెలుగు వాళ్ళకి వదలిపోయిన కళా సంపదల్ని భద్రపరచి తరువాతితరాలకి అందిచాల్సిన బాధ్యత, మనపై వుంది. దానికోసం ప్రభుత్వాలమీద ఆధారపడకుండా మన తెలుగుసంస్థలు కలసికట్టుగా కృషి చేస్తాయని ఆశిద్దాం. ఈ సంచికలో ప్రముఖ సినీనటులు, ప్రఖ్యాత రచయిత శ్రీ గొల్లపూడి మారుతీ రావు గారు బాపు గారితో తమ అనుభూతుల్ని మనతో పంచుకుంటున్నారు. అలాంటిదే డాక్టర్ గంటి సూర్య ప్రకాష్ గారి మొదటి రచన బాపు గారితో ఒక సాయంత్రం . డాక్టర్ గారిని స్ఫూర్తిగా తీసుకుని మీలో మరింత మంది తెలుగుజ్యోతికి రచనలు పంపిస్తారని మాఆశ. తెలుగుకళాసమితి దీపావళి సంబరాల విశేషాలు, సాహిత్య భారతి విశేషాలు మనప్రాంతంలో జరుగుతున్నతెలుగు సంస్కృతి, సాంప్రదాయాల సందడి సమాచారం. సాహిత్య భారతి ప్రతీ నెలా బ్రిడ్జి వాటర్ టెంపుల్లో "మనపాట –మనమాట – మనపద్యం" మకుటంగాజరిగే సాహితీకార్యక్రమం. దీనిలో మీరూ భాగం పంచుకుంటారని ఆశిస్తున్నాం. ఇదివరలో విజ్ఞప్తి చేసినట్లుగా జీవితం తొలిదశలో వున్న యువతరం , మలిదశలో వున్న యువతరం తమ భావాల్ని , అనుభవాల్ని మనతో పంచుకుంటారని ఆశిస్తాను. ఇతః పూర్వం చెప్పిన విధంగానే ఈ వ్రాతలు తెలుగు లో వుండనక్కర లేదు. తెలుగువాళ్ళ గురించి అయితే చాలు. మనందరం ప్రతీ కొత్త సంవత్సరం కొత్త కొత్త నిర్ణయాలు తీసుకుంటూ వుంటాం . అలాగే మీరందరూ తెలుగు జ్యోతిలో మీ రచనలు ప్రచురించాలని ఒక నిర్ణయం చేసుకోవాలని మా అభ్యర్ధన. మీరు పంచుకున్న ఆలోచనలతో ఒక కొత్త ఒరవడి ప్రారంభం కావచ్చు . ఒక్క ఐడియా చాలు వండర్లు చెయ్యడానికి. ఇంకా ఆలస్యమెందుకు . నూతన సంవత్సర శుభాకాంక్షలతో ...

భవదీయుడు దివాకర్ పేరి

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President's Message | 5 |
| తె.క.స. దీపావళి సంబరాలు మధు రాచకుళ్ళ | 5 |
| తెలుగు పాట డా. వడ్డేపల్లి కృష్ణ | 6 |
| ఓ చరిత్రకి తెర గొల్లపూడి మారుతీ రావు | 17 |
| బాపుగారితో ఓ సాయంత్రం సూర్య ప్రకాష్ గంటి | 19 |
| అందం; యుగళగీతం రమేష్ నాయక్ | 27 |
| ఆడపిల్ల - అమృతం మనోహర బోగ | 28 |
| బాలల నెహ్రూ డి .ఎస్.కే.ఆచార్యులు | 28 |
| బొమ్మల బాపు సరోజా కృష్ణ | 28 |
| ఓ వర్షం వెలిసిన సాయంత్రం మమత | 29 |
| కవిత్వంలో మనమెక్కడున్నాం నిఖిలేశ్వర్ | 31 |
| సాహిత్య భారతి (విశేషాలు) | 34 |
| తెలుగు సాహిత్యంలో స్త్రీపాత్రలు నాడు – నేడు డా. ముక్తేవి భారతి | 35 |


కవర్ పేజీ: "తెలుగు జ్యోతి కిరణాలు 2014 "


*The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.*



Dear Friends and TFAS Family Members, Thank you all very much for your active and overwhelming participation in our Deepawali program on October 18th. It was a successful program with some great performances. Overall, it was a positive feedback from you. Our community events for this year are complete. Thank you so much for all your support in 2014. TFAS Executive committee is getting ready for the 2015 events. Wish you all very Happy and Prosperous New Year-2015. We hope for the same active participation in all of our upcoming events. Our next program is Sankranti Celebrations on January 25th. TFAS Executive Committee is working very hard to put together great performances by our children. There will be number of competitions for both children and adults. Competitions include, Rangoli, Bommala Koluvu, Fancy dress competitions for young children, Telugu Text Reading, Telugu Speaking contest, Poster/Collage and Vantakaalu (cooking) competitions etc., Look for our emails and website updates with latest details. As always, I request your feedback for continued improvements in our programs. On behalf of TFAS executive committee I once again thank you for your support.

మళ్ళీ కొత్త విశేషాలతో నూతన సంవత్సరంలో కలుసుకుందాం . Sincerely,

Srini Gandi – President TFAS,

Email: president@tfas.net web: http:// www.tfas.net

**తెలుగు కళా సమితి జయ నామ సంవత్సర దీపావళి సంబరాలు**

మధు రాచకుళ్ళ

జయ నామ సంవత్సర దీపావళి వేడుకల్ని న్యూజెర్సీ తెలుగు వారు తెలుగు కళా సమితి ఆద్వర్యంలో అక్టోబర్ 18 న ఈస్ట్ బ్రన్స్-విక్ మిడిల్ స్కూల్లో ఘనం గా జరుపుకున్నారు. ఈ వేడుక లకు న్యూజెర్సీ రాష్ట్ర ఉపసభాపతి , కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చివుకుల ఉపేంద్ర గారు, ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యులు శ్రీ ధూళిపాళ నరేంద్ర, విశిష్ట అతిధిగా ప్రపంచ ప్రఖ్యాత కేన్సర్ వైద్యులు డాక్టర్ శ్రీ నోరి దత్తాత్రేయుడు గారు, తెలుగు వారిని తమ ఆటపాటలతో రంజింప చేయడానికి ప్రముఖ హాస్య నటుడు శ్రీ ఆలీ గారు, ప్రముఖ సినీ గాయకులు శ్రీ కారుణ్య , శ్రీమతి హిమబిందు హాజరయ్యా రు. కార్యక్రమం సాయంకాలం నాలుగు గంటలకి ప్రారంభమయిం ది. తెలుగు కళాసమితి ట్రస్టీలు శ్రీమతి ఉమ మాకం, శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి, శ్రీమతి బిందు మాదిరాజు ధనలక్ష్మి పూజచేసి జ్యోతి ప్రజ్వలనంతో కార్యక్రమం ప్రారంభించారు. తరువాత దీపావళి సంద ర్భంగా జరిగినపోటీల్లో విజేతలకు శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి, శ్రీమ తి బిందు మాదిరాజు, తెలుగు కళాసమితి పూర్వపు అధ్యక్షులు శ్రీ ఆనంద్ పాలూరి గార్లచే బహుమతి ప్రదానం జరిగింది. తరువాత పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ దీపావళి వేడుల ల్లో భాగంగా తెలుగు జ్యోతి కార్యవర్గ సభ్యులు శ్రీమతి రాధ కాశీనా ధుని, డాక్టర్ శ్రీమతి వైదేహి శశిధర్, మరియు భావరాజు భారతి గార్లచే "సాహిత్య భారతి" సంస్థ తరఫున తెలుగు సాహితీ కార్య క్రమం జరిగింది. పలువురు సాహితీ ప్రియులు పాల్గొన్న ఆ కార్య క్రమంలో అనేక వక్తలు ప్రసంగించారు. మధ్యాహ్నకార్యక్రమాల అనంతరం సాయత్రం ఆరు గంటలకు తెలుగు కళా సమితి ట్రస్టీ శ్రీ గురు ఆలంపల్లి ఆధ్వర్యంలో షడ్రసోపేతమయిన విందుభోజనం ప్రారంభమయింది. మొదటగా కవి నృత్య అకాడమీ విద్యార్థులచే భారతీయ సాంప్రదాయ, పశ్చిమ దేశ నృత్య రీతులతో మేళవించిన నృత్యకార్యక్రమం జరిగింది. అనంతరం ప్రముఖ హాస్య నటుడు శ్రీ ఆలీ గారు, ప్రముఖ సినీ గాయకులు శ్రీ కారుణ్య , శ్రీమతి హిమ బిందు పాల్గొన్న హాస్య, నృత్య, సంగీత కార్యక్రమం శ్రీమతి మధూ వ్యాఖ్యానం మరియు మిమిక్రీ తో జనరంజకంగా జరిగింది. తెలుగు



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810

కళా సమితి అధ్యక్షులు శ్రీ గండి శ్రీనివాస్ గారు ముఖ్య ఉపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకూ వారి ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమాల్ని దృశ్య రూపం గా చూపుతూ వివరించారు. తెలుగు కళా సమితి ట్రస్టీ శ్రీ వంశీ కొప్పురావూరి, **"మెంబర్-షిప్ బిజినెస్ కార్డు " అనే మొబైల్ అప్లికేషన్ విడుదల చేసారు. ఈ అప్లికేషన్ ద్వారా తెలుగు కళా సమితి సభ్యులకు ఈ ప్రోగ్రాం లో పాల్గొనే వ్యాపార సంస్థలనుంచి డిస్కౌంట్ సౌకర్యం లభిస్తుంది.** ఈ దీపావళికార్యక్రమంలో తెలుగు కళాసమితి ట్రస్టీ శ్రీ వసంత నాయుడు తన్నా గారిచే మొదటిసారిగా మొబైల్ సేల్స్ పేమెంట్ అప్లికేషన్, దీపావళి ప్రోగ్రాం టిక్కట్లు అమ్మడంలో ఉపయోగించబడింది. అనంతరం ప్రముఖ సంఘసేవకులు, తెలుగు కళాసమితి భూత పూర్వ అధ్యక్షులు శ్రీ ఆనంద్ పాలూరి గారు, తన అత్యంత ప్రభావిత మైన ఉపన్యాసం ద్వారా, తెలుగు కళా సమితి చేపట్టిన హుద్ హుద్ తుఫాన్ బాధితుల విరాళాల సేకరణకు ఇక్కడి తెలుగు వారు ఇతోధికంగా సాయంచేయాలని సభాముఖంగా ప్రకటించారు. అనేకమంది అక్కడిక్కడే తమ విరాళాలని ప్రకటించడం అందర్నీ ఆకర్షించింది. తరువాత ప్రపంచ ప్రఖ్యాత కేన్సర్ వైద్యులు డాక్టర్ శ్రీ నోరి దత్తాత్రేయుడు గారికి సన్మానం, శ్రీ మధు రాచకుళ్ళ గారిచే సన్మాన పత్ర సమర్పణ జరిగింది. తన కర్తవ్య నిర్వహణలో నిమగ్నులయిన డాక్టర్ గారు రాలేకపోయినా, ఆయన వచ్చినట్లే భావించి తెలుగు కళా సమితి వారు ఆయనని సభాముఖంగా సంభావించడం ఎంతయినా ముదావహం. అది వైద్యులు డాక్టర్ శ్రీ నోరి దత్తాత్రేయుడు గారికి తెలుగు వాళ్ళు ఇచ్చిన హృదయపూర్వక నీరాజనంగా భావించవచ్చు. తదుపరి తెలుగు కళా సమితి ట్రస్టీల చే ప్రముఖ హాస్య నటుడు శ్రీ ఆలీ గారికి కూడా సన్మానం, శ్రీ వసంత నాయుడు తన్నా గారిచే సన్మాన పత్ర సమర్పణ చేయబడింది. తెలుగు కళా సమితి ట్రస్టీలచే శ్రీ కారుణ్య , శ్రీమతి హిమబిందు కూడా సన్మానించబడ్డారు. సాంస్కృతిక కార్యదర్శి శ్రీమతి శ్రీదేవి జాగర్లమూడి గారి అధ్వర్యంలో సభాకార్యక్రమాలు ఖచ్చితంగా ప్రకటించిన సమయానికి ప్రారంభమై జయప్రదంగా ముగిసాయి. శ్రీ సురేష్ మాకం, శ్రీ బాలాజీ మరియు అనేకమంది తెలుగు వారు స్వచ్ఛంద సేవకులు సహాయం అందించగా, తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ గండి శ్రీనివాస్ గారు వారికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియచేసారు. ఈ దీపావళి సంబరాల సందర్భంగా పలువురు న్యూజెర్సీ వ్యాపారస్తులు తమ సేవల్ని, ఆభరణాలు, వస్త్రాలు, పుస్తకాలు వగైరా ప్రదర్శించి సందర్శకుల్ని ఆనంద పరచారు. ఈ కార్యక్రమానికి సుమారు 1000 మందికి పైగా సభికుల హాజరై, అన్ని కార్యక్రమాలను ఆద్యంతం తిలకించారు. చివరగా తెలుగు కళా సమితి కార్యదర్శి శ్రీమతి ఉమ మాకం వందన సమర్పణ తో సభ విజయవంతం గా ముగిసింది.

ఫోటోల లింకు :http://tfasnj.org/index.php/gallery/category/13-tfasdeepavali2014

## తెలుగు పాట

డా. వడ్డేపల్లి కృష్ణ

**కొనకళ్ల వెంకట రత్నం:** జానపద గేయాల బాణీల్లో, ఎంకి పాటల బాటల్లో శ్రీ కొనకళ్ల వెంకట రత్నంగారు బంగారిమామ పాటలు రచించి ఖ్యాతి గాంచారు. అయితే రచయిత పేరుకన్నా 'బంగారి మామ' పేరునే పాఠక లోకం బాగా గుర్తుంచుకున్నది. బంగారి మామ పాటలు ఆ రోజుల్లో రికార్డులుగా వెలువడడమే గాక చలన చిత్రాల్లోనూ చోటు చేసుకోవడమే అందుకు నిదర్శనం. 'బంగారి మామ పాటలు', 'ఎంకిపాటల' ప్రేరణగా అగుపిస్తాయే తప్ప అనుకరణగా అనిపించవు. అందుకే స్వతంత్ర పంథాలో సాహిత్య లోకంలో నిలిచిపోయాయి. నండూరి, కృష్ణశాస్త్రి, తల్లావఝుల, చలం గార్ల అభినందనలు అందుకున్నాయి.

వలచీ నాడమ్మా! మనసు
కలచీనాడమ్మా!....
...        ||వల||
గుండెలోతుల దొలిచే
గోరు పెచ్చని వాని
వాలు కన్నుల లోన
కాలిపోయిన చాలు        ||వల||
మాట లోపల యేదో

మంత్రమున్నదె! వాని

కవుగిట్లో కడసారి

కన్నుమూసిన చాలు! ||వల||

ఇందులో వలచిన తన ప్రియుడికి కాలిధూళిగా మారినా, గోరు వెచ్చని వాలుచూపుల్లో కాలిపోయినా, మంత్రించినట్లుండే వాడి మాటలు వింటూ కౌగిట్లో కన్ను మూసినా, చాలని ప్రేయసి తొలి వలపు దొంతరల్లో తేలిపోతూ భావించడం బాగుంది. ప్రేయసి తన గాఢానురక్తిని తెలియపరుస్తోంది. ఈ పాట పల్లవి మాత్రం 'దాగుడు మూతలు' చిత్రంలో వాడుకోబడింది. 'రావోయి బంగారి మావా!' అనే పాటలో (పుట:13)

రావోయి బంగారు మామా! నీతోటి

రాహస్య మొకటున్నదోయీ!

పంట కాలువప్రక్క – జంటగా నిలుచుంటె

నీడల్లో మన యీడు – జోడు తెలిసొస్తాది

||రా||

తన మావతో కలిసి పంట కాలువ పక్కన నిలబడి నీటిఅద్దంలో తను ఈడూ–జోడూ చూసుకుందాం రమ్మంటూ ఓ కోడలుపిల్ల మనసు పడుతోంది. వెన్నలసొంపును తుమ్మెద వలపును సుఖాలతో రాత్రి పూట రంగరించుకుందామంటోంది అవిసె పువ్వులు తురిమి తన సిగలో ఉంచాక పడవ నడిపే సరంగు పాటలతో పాటు గొంతు కలిపి ఏకమవుదామంటూ ఎలుగెత్తుతోంది. అయితే 'సుఖకేళి' అనే గ్రాంధిక పద ప్రయోగం ఈ పల్లెపాటలో ప్రయోగించకుంటే మరింత ఔచిత్యంగా ఉండేది. ఖండగతి సౌలభ్యం కోసం 'రహస్య' పదాన్ని 'రాహస్యము' గా రచయిత ప్రయోగించారు.

మొక్కజొన్న తోటలో, సందెవేళ చీకట్లో తనను కలుసుకొమ్మంటూ కోడలుపిల్ల కొసరి పాడిన వీరి 'మొక్కజొన్న తోటలో' పాట (పుట: 18) 'అదృష్టవంతులు' చిత్రంలో మారుమోగింది.

సుక్కలన్ని కొండమీద

సోకుజేసుకునే వేళ

పంట బోది వరిమడి తో

పకపక నవ్వేవేళ

సల్ల గాలి తోటకంత

సక్కలగిలి పెట్టువేళ

మొక్కజొన్న తోటలో

ముసిరిన సీకట్లలో

మంచెకాడ కలుసుకో !

మరవకు మామయ్య ||మొ||

'పట్నానికి పయనం ' అనే పాటలో (పుట: 73)

పట్నవాస మెందుకులే బంగారి పిల్లా! ను

వ్విష్ట పడితివా స్వర్గం భూతలమెల్లా !....

సరుకు తోట తేనె తేట – సంగీతపు ఝుల్లు

కందిచేల నులి వెచ్చని కాసుల ఘల్ ఘల్లు

అనుకోని రాజ భోగ మమరిన ఈ కోన విడిచి ||పట్న||

అని మామ తన పిల్లతో పట్నవాసం వద్దని చెబుతున్నాడు. పల్లెలో కంది చేల కాసులే తమ రాజభోగమంటూ, ఒడలు వంచితే బడుగు నేలయినా బంగార మవుతుందంటూ పల్లెలో తొడిమనున్న జంట పువ్వుల్లా పరిమళించే తాము పట్నం వెళితే కాడ లేని పువ్వులా రాలిపోతామంటూ రమ్యంగా చెప్పారు. త్రిశ్రగతిలో తీయని పల్లెమనసు విప్పారు. 'ఈ మాసపుపాట'గా ఎం. నరసింహమూర్తి పాడగా, ఆకాశవాణిలోనూ ప్రసారమై శ్రోతల విశేష అభిమానాన్ని చూరగొంది. ఇలా కొనకొళ్ల వెంకటరత్నంగారు తన 'బంగారి మామ పాటలు' ద్వారా లలితగీత విస్తారం కై పల్లె పదాల బాటల్లో విలక్షణం గా కృషి చేశారు.

**ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి(1911):** పద్యాలను, పాటలను హృద్యంగా రచించటంలో శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గారిది అందె వేసిన చేయి. అందుకే 'సృష్టిలో తీయనిది స్నేహమే నోయి' అని చెప్పగలిగారు. స్నేహ మాధుర్యాల గుట్టు విప్పగాలిగారు. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారి పద్యగేయ సంకలనంగా 1959 లో వెలువడిన 'మధువని' లో కొన్ని మధుర గీతాలు అగుపిస్తాయి. అందులో 'భారత శ్రీ ' మొదటిది.

ఎగుర వేయుము శీత

నగ హిమచలము పై

గగన సీమలు వెలుగగా – నీ జెండ

పగర గుండెల బెదురుగా

నీ యశము మందాకినై

***Roopa Nampally - Coldwell Banker Broker Sales Associate***

**50 Princeton Hightstown Road**
**Princeton Junction 732-397-9185 (Cell)**
**Website: www.roopanampally.net**
**E-Mail: nroopa@comcast.net**

**Member of (Radha Cheerath Team).**



Buying or selling a home is one of the most important decisions you make in your life. Equally important is the right Real Estate Agent for that job.

You need a Real estate agent, like me, who has gone through formal training on an on-going basis and who will guide you through the many steps and decisions you make in the process of buying or selling a home.

Commitment to my job, superior negotiating skills, knowledge, easy accessibility, honesty, and hard work are very important to this job and those are my foremost qualities.

I will do my best to make your real estate experience as easy and as stress-free as possible.

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**
Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

నీ మాట ఋషి వాణి యై ...

హిమాలయాలపై మన త్రివర్ణ పతాకం ఎగురవేయాలంటూ, మన కీర్తి సురగంగలా, మాట ముని వాణిలా, గుండె వింధ్యాద్రిలా, గళం కాళిదాసు కలకండ కవితలా నిలిచి పోవాలంటూ అభిలషించారు. వీరి 'పాటల మంజరి' లో ప్రధానంగా పేర్కొన దగిన గీతం 'సృష్టిలో తీయనిది స్నేహమే నోయి'. ఈ గీతాన్ని ఆకాశవాణి మద్రాస్ కేంద్రం వారు రూపొందించిన 'హేమమాలిని' అనే రేడియో నాటికకై రాయగా, దానిని తరువాత 'హెచ్ ఎంవి' రికార్డింగ్ కంపెనీ వారి పాటల పోటికి పంపగా బంగారు పతకం పొందినట్లుగా, పెండ్యాల స్వర కల్పనలో ఆర్. బాలసరస్వతీదేవి పాడగా, రికార్డుగా వెలువడిన ఆ పాట బహుళ ప్రజాదరణ గాంచినట్లు వివరించారు .

సృష్టిలో తీయనిది స్నేహమే నోయి
వృష్టి జీవము చేదు పానీయ మోయి ||సృ||
కలువ రాణిని విడచి – చలువరేడే లేడు
నోలు పూలను విడడు – గాలి రాజే రోజు ||సృ||
వెలుగు నీలపు మేడ - విడిచి రానే రాదు
మెరుపు మబ్బుల జంట – చిరకాలమున కేని ||సృ||
అల దూరతీరాల – ఆకాశమే వంగి
పెదవి కలిసిన చోట – పృథివి పులకించింది ||సృ||

సృష్టిలో తీయని అనుబంధాన్ని పెంచేది, ఒంటరితనంలోని చేదు అనుభవాలను అణచేది స్నేహమేనంటూ నొక్కి చెప్పారు. కలువను విడిచి చంద్రుడు, నింగి నీలపు మేడను విడిచి మబ్బులు మనలేనట్లు స్నేహం లేక మనిషి జీవితం మధురంగా మారదంటూ విప్పిచెప్పారు.

దిగి రావె అందాల
దీవినేలిన రాణి
కవిరాజు పెదవి పై
కదలు మధుపాత్రపై
కలలోని కాంతిగా
ఇలలోని సుఖముగా
విరిలోని తేనెగా
కరిగి పోకే సఖి!
...

అని అందాల తన ప్రేయసిని కవిరాజు పెదవి మీది మధుపాత్రలా కదలి రమ్మని కాంక్షించారు. కలలోని కాంతిగా, విరిలోని తేనెగా కరిగి పోవలదంటూ అర్థించారు.

ఏ పూవు పూచినా – ఏ పాట పాడినా
ఎందుకో ఈ హృదయమింత కలవళపడును ||ఏ||
నీలాల నింగిలో పూల వెన్నెల మేడ
పైన జాబిలి రాజు పకపకా నవ్వితే
ఈ హృదయమెందుకో ఇంత కలవళపడును ||ఏ||

అని ఏ పూవు పూసినా, ఏ పాట పాడినా, వెన్నెల జాబిల్లి విరిసినా తన హృదయం కలవర పడుతోందంటూ కలత చెందారు. పేదవాని కన్నీరు, కష్టజీవి చెమటబొట్టు, భగ్నప్రేమికుల నిట్టూర్పు ఇంకి పోవాలంటూ ఎలుగెత్తారు. ఖండగతిలో కమనీయంగా స్వరమెత్తారు. ప్రేమ గురించి ప్రేయసి గురించి కాకుండా జన్మభూమిపై గూడ చక్కటి గీతమల్లారు యిలా!

నాదు జన్మభూమి కంటె
నాక మెక్కడుంది ?
సుర లోకమెక్కడుంది ?
అమరేంద్రులు, గంధర్వులు
అచ్చరలు, వియచ్చరులు
వేడుకతో వలస వచ్చి
విహరించే హిమశృంగం! ||నా||
కాళిదాసు కంటె కొసల
పసిడి కలల పూలమాల
అలకాపురి కాపుర మది
అమరభారతీ నిలయం ! ||నా||

అని త్రిశ్రగతిలో మధురశ్రుతిలో తన జన్మభూమియైన భారత దేశాన్ని స్వర్గం కంటే మిన్నగా భావించారు. గంధర్వాది అమరులు విహరించే హిమాలయం, కాళిదాసు పసిడి కలల అమర భారతీ నిలయమని అభివర్ణించారు. కాని ఇది "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి" అన్న సంస్కృత శ్లోకానికి ఆంధ్రీకరణంలా తోస్తుంది.

ఇలా ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు అనేక మధుర గీతాలు రచించి లలితగీత విస్తారనికై విశిష్ట కృషి చేశారు.

# WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE

# **Yes**, WE ARE GROWING

# **Yes**, WE ARE HIRING

Even in this economy

To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today



**Thevan Theivakumar**, CLF®

Sr. PARTNER, New Jersey Sales Office

**(732) 744-3763**

ntheivakuma@ft.newyorklife.com

**www.ThevanTheivakumar.com**

EOE.M/F/D/V

WE STAND STRONG

JOIN OUR TEAM

NEW YORK LIFE

The Company You Keep®

New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

**పైడిపాటి సుబ్బరామశాస్త్రి** : పిల్లల పాటలు, పల్లె పాటలు రచించినా మల్లెల వంటి దేశభక్తి గీతాలు రచించడంలో తనకు తానే సాటియనిపించుకున్న శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి గారు 1957 లో 'జాతీయ భారతి – జయ భారతి' పేరున ఒక గేయ సంపుటి వెలువరించారు. ఇందులో దేశాన్ని, దేశ నాయకులను, కవులను తనివితీరా ప్రస్తుతించారు. నిద్రాణమైన యున్న జాతిని తట్టి లేపారు.

కనుమూసెనా భరత – ఖండ ప్రభావాలు!
భారతీయుడ! యిల్లు చేరలేదా పిలుపు!
పట్ట పగటీ నిదుర లేరా!
పిట్ట పిడుగూ వోలెరారా!
ఆదికవి వాల్మీకి – అమృత ప్రవాహాలు
కృష్ణయ్య చిందినా గీత ప్రబోధాలు
మాపేను మాపేను అనవేరా!
లేపేమి మీకేమి అనవేరా!
మా భరత మాతృ కంఠాభరణమై వెల్గు
కాళిదాసుని వంటి కవి యసలె లేడంచు
హుంకార మొనరించి అనవేరా!
ఢంకా బజాయించి అనవేరా!

అని పట్టపగటి నిదుర మాని పిట్టపిడుగులా రమ్మని పలికారు. వాల్మీకి రామాయణాలు, గీతా ప్రవచనాలు, కమ్మని కాళిదాసు కావ్యాలు మనవే నంటూ ఢంకా బజాయించి సగర్వంగా చాటు కొమ్మన్నారు.ఆంధ్రులకు అభిమాన పాత్రమైన 'ఆంధ్ర జాతీయ గీతము' (పుట: 35 ) రచించి రాణించారు పైడిపాటి వారు.

త్రిలింగ దేశం మనదేనోయ్
తెలుంగులంటే మనమేనోయ్
మధురం మధురం మధురం మధురం
ఆంధ్రమ్మంటె అతి మధురం
దేశభాష లా తీరుల్లోకి
ఆంధ్రమ్మంటె అతి మధురం
రాయలు మనవాడోయ్! పండిత
రాయలు మనవాడోయ్!
కలం తిక్కనా ఖడ్గ తిక్కనా
గణపతి దేవులు మనవారోయ్!
...

తెలంగాణలోని కాళేశ్వరం, కోస్తాలోని ద్రాక్షారామం, రాయల సీమలోని శ్రీశైలం ప్రధాన శైవ క్షేత్రాలు. వీటి ఆధారంగానే మన తెలుగు నేల త్రిలింగ భూమిగా పేరుకెక్కింది. ఆ దృష్టి తోటే 'త్రిలింగ దేశం మనదేనోయ్, తెలుంగులంటే మనమేనోయ్ ' అని పైడిపాటి సుబ్బరామ శాస్త్రిగారు పసందైన పాటనల్లారు.

**బోయి భీమన్న (1911) :** లలిత గీత రచనలో చెప్పుకోదగిన చేవ


**With Best Compliments from:**

Cosmic
Stone & Tile Distributors

502 (formerly 475) Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

*Wholesale distributors of:*

***Slabs & Tiles:***
Granite, Marble, Onyx
Glass & Jade
Limestone, Travertine & Quartzite
Silestone

***Tiles:***
Polished Porcelain & Glazed Porcelain
Ceramic & Concrete
Limestone & Travertine
Engineered Stone

*New Jersey's Sole Distributor for:*
SILESTONE by COSENTINO
*Also available are beautiful mosaics, chair rails, bullnose and medallions!*




కలిగిన మంచి రచయిత భీమన్న. ప్రకృతిలోని స్త్రీ సహజమైన రామం, పురుష సహజమైన భీమమును కలగలిపి 'రాభీలు' అనే ప్రేమ గేయాలను రచించి రాణించారు.

రాగ సుధార్థులము !

రాధాకృష్ణులము !

...

రతి మన్మధులము

రవి చంద్రికలము

ఆమని మధువులము

అమృత భాండములము

అని ఒకరినొకరు విడదీయలేని రాధాకృష్ణులని, రతీమన్మధులని, రవిచంద్రికలని వెల్లడించారు. అధర పానం చేత ఒండొరులు ఆమని మధువులు, అమృత ఖండాలుగా కౌగిలింతలలో కామ పూర్ణిమ

లుగా, మారినట్లు మధుర ప్రేమను వివరించారు. ' నీ కోసమే ఈ గానం' (పుట: 108) గేయంలో

నీ కోసమే ఈ గానం – నీకోసమే యీ గీతం
నీ కోసమే ఈ నా కమనీయ కళా సర్వస్వం
నిన్నారాధించుటకే ఇన్ని కళల ఆరాధన
నీ ఆత్మను పొందుటకే నా ఈ జీవిత తపన

అని తన గానం, గీతం,కమనీయ కళా సర్వస్వం అన్నీ ఆమె కోసమే అంటారు. ఇన్ని కళలను ఆరాధించే జీవితం తపించేది పర మాత్మ ఐక్యతకేనంటారు. పరమాత్ముని కరుణే లభిస్తే ఈ విద్యలన్నీ ఎందుకు, పరమాత్మే తనను స్వీకరించాక "ఇక నేనె వ్వరు ప్రత్యేకం" అని ప్రశ్నిస్తారు. 'అహం' అనే భావనలో నుంచి కళాతపస్సు చేసేది కేవలం పరమాత్మ కృప కోసమేనని సమాధాన మిస్తారు. "సూర్యుని చూచిన కంటికి " (పుట: 121) గేయంలో బ్రహ్మతేజస్సు ముందు మరేకాంతి నిలబడలేనట్లే పరమాత్మయే తన చెంత ఉంటే మరొక లోకేశ్వరత అవసరమెక్కడిదంటారు.

సూర్యుని చూచిన కంటికి
చుక్కలు కనబడునటారా ?
చంద్రుని కౌగిట ఒడలికి
చందన సుఖమేమిటిరా ?
..............................
నీ కృప కల్గిన నాకు
లోకేశ్వరితయే యేలర?

అనే చక్కని అలతి అలతి ఉపమానాలతో పరమాత్మ తత్త్వాన్ని కరతలామలకం చేశారు కవి.'ఉన్నదీ' (పుట: 163) గేయంలో తనకు తాను తెలుసుకొన్న మానవత్వాన్ని, పరమానందాన్ని, ప్రజ్ఞాన బ్రహ్మతత్వాన్ని లోకానికి చెప్పాలనే ఆశను ఏ దుఃఖం లేని చోటికి ఎల్ల జగాన్ని చేర్చాలనే అభిలాషను వెల్లడి చేశారు.

"ఉన్నదీ! మనసున నా కొక కోరిక
...
మానవతకు లోకాలను
సూర్యరథము
చూడాలని ఉన్నది
త్రిప్పి గతము మలచాలని ఉన్నది!
...
ఏ దుఃఖము లేని స్థితికి
ఎల్ల జగము చేర్చాలని
ప్రజ్ఞాన బ్రహ్మనుగా
బ్రతకాలని వున్నది!

అని తనకు ప్రజ్ఞాన బ్రహ్మగా బతకాలని ఉన్నట్లు ప్రకటించారు. 'ఉదయం నీ రూపం' (పుట: 171) గేయంలో నాయిక రూపాన్ని బహువిధాలుగా దర్శించారు.

"ఉదయం నీ రూపం – ఉత్ఫుల్ల సరోజం!
సాయంత్రం నీ రూపం – సంధ్యాగరు దీపం!
నాసన్నిధి లో నీవు – నవ వసంత వధువు
నా పరోక్షమున నీవు – నందన వన మధువు

అంటూ తన సమక్షంలోని నాయిక తన కంటికి నవవధువుగా, పరోక్షంలో నందనవన మధువుగా ఉందని, ఆమె వచ్చే మార్గం తన జీవిత పరమార్థంగా, మరలి వెళ్ళే మార్గం మహికి రసానంద భరితంగా భావించారు కవి. "మారాలి" (పుట: 181) గేయంలో మనిషి మారాలని కోరుకుంటారు క్షీరసముద్రాన్ని మంధర పర్వ తంతో మథిస్తే ముందు హాలాహలం, ఆ తరవాత అమృతం జనించింది. అలాగే మనుషులలో శాంతి సుధలు నిండాలంటే –

"మారాలి మారాలి
మనషి మారాలి
మనిషికి మనిషికి నడుమ
మంధరాలు తిరగాలి,
ద్వేషాగ్నులు చల్లారి
ప్రేమ సుధలు ఊరాలి!
...

అంటారు. అంతేకాదు పనీ, తీరికా, వేడుక ప్రతి మనిషికి దక్కాలంటారు. పూర్తిగా రసాద్వైతం పేరుతో, సుదూర అవాస్తవిక లోకాలలో విహరించే అలవాటు భీమన్నగారికి లేదు. స్వాప్నిక జగత్తుకంటే వాస్తవ జగత్తు మిన్న. అందుకే అదే ఆనందం అంటారు భీమన్న గారు.

'పేదవాని కుండలలో
వేద మధువు నిండాలి

# KRISHNA TOURS & TRAVELS

*Latest Models for Comfort & Convenience*
*Manish Parikh*

**908-420-1784**

www.manishtaxiandlimo.com
*Safe and courteous drivers with over 10 years experience*
*All major credit cards accepted*



- *Airport Services to JFK, Newark, Laguardia Philadelphia and other airports*
- *Casino Trips to Atlantic City, NJ, Foxwoods and Mohegans, CT*
- *US and Canada sight seeing Tour Packages (includes Washington D.C., Hershey Park, PA. New York City, Niagara Falls etc)*
- *Weddings, Sweet 16, Social and Bachelor Parties group transportation.*

**www.manishtaxiandlimo.com**
**manish@manishtaxiandlimo.com**






# KRISHNA TOURS & TRAVELS

*Latest Models for Comfort & Convenience*
*Manish Parikh*

**908-420-1784**



ALL AIRPORTS AND CASINO TRIPS
SIGHT SEEING TOUR PACKAGE
FOR NEW YORK, WASHINGTON D.C.
NIAGARA FALLS
AND MANY OTHER DESTINATIONS
NEW YORK NIGHT LIFE
SWEET 16 & GIRLS/LADIES NIGHT OUT
SOCIAL & BACHELOR PARTIES

www.manishtaxiandlimo.com manish@manishtaxiandlimo.com

*Safe and courteous drivers with over 10 years experience*

వేద మాత గుండెలలో

విశ్వ జనిత పండాలి"

అంటూ విశ్వ మానవ ప్రేమను ఆకాంక్షించారు. ఈ ప్రేమయే ఆనంద హేతువు. ఆ ఆనందమే పరమానందానుభూతి అవుతుంది. హృదయ విదారకతలేని లోకమే ఆనంద జగత్తు. 'మాటే సౌహార్దం' (పుట: 188) గేయంలో – మాట రూపాన అభివ్యక్తం చేయలేనిదే స్నేహం బలపడదని, మనసనేది లేకపోతే బ్రతుకే భారం అవుతుందని, మనుషులను ఏకం చేసే మనసున్న ఉషస్సు లాంటిదని, చెలిమి– కలిమి లాంటి మాట- మనసు మనలలో నిండిపోతే ఆ జగమంతా మధువులా ఉంటుందని అందుకే -

'మాటే సౌహార్దం!

మనసే సౌందర్యం!

మాటా మనసూ ఉంటే

మధురం జీవితం

మాట చెలిమి కలిగి

మనసు కలిమి వెలిగి

మనిషి మెలిగి నంత

మధువే జగమంత"

అని మాట – మనసు ప్రాధాన్యాన్ని వివరించారు.

**ఆరుద్ర** : "సమగ్రాంధ్ర సాహిత్య' కర్త, విద్వత్కవి –విమర్శకులు అయిన ఆరుద్ర తొలినాళ్ళలో మేనమామయైన శ్రీశ్రీ బాటలో నడిచినా మలినాళ్ళలో తన సొంత గొంతుతో అనేక కవితా ప్రయోగాలు చేశారు.

ప్రగతి శీర్షికలో – కాయకష్టము నీ మతమురా...

కలిసి బ్రతుకుట అభిమతమురా ....

..........................................

నీ కాయకష్టము మీద బతుకును

నిన్ను కలిమి యావును చేసి పితుకును

హీనంగ చూడకూ ఎవరినీ స –

మానమని ఎంచరా జనులనీ

మాల మాదిగ లొక్కటనరా!

ఏక బంతిని బువ్వ తినరా!

అని హరిజనోద్ధరణ కలిగించి వారిని సమానంగా చూడమంటూ ప్రబోధించారు. ధనికులు బడుగు వర్గాల బతుకును కలిమి ఆవును చేసి పితుకుతారంటూ సూటిగా సుందరంగానే గాకుండా ఖండితంగా ఖండగతిలో తేల్చి చెప్పారు. 'వైతాళికులు' తరవాత


This Page is sponsored by Pediatric and adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

*Board Certified in Pediatrics*

*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*

*Free pre-natal consultation*

*Most insurance plans accepted*

Attending pediatrician at:

*Robert Wood Johnson University Hospital • St. Peter's Medical Center*

*JFK Medical Center • Somerset Medical Center*

*• Two convenient locations •*

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*



# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

- ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
  We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.
- ***The Atmosphere is one that your child likes and you like.***
  Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)
- ***The Doctor always communicates with the patient and parent.***
  You always receive clear, consistent and understandable communication ... Every Visit!
- ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
  We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.
- ***You receive assistance with insurance and payment plans.***
  We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: Guardian, United Concordia, Horizon, MetLife, Aetna, Cigna
and many more

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

ముద్దుకృష్ణ సంకలనం చేసిన మరో నవ్యకవితాసంకలనం 'నవీన కావ్యమంజరి'. ఇందులో ఆరుద్ర రచనగా ప్రచురితమైన గీతాలు ఎందుకో 'ఆరుద్ర రచన' (విపుల కవితా సంకలనం) లో చోటు చేసుకోలేకపోయాయి. 'నవీన కావ్య మంజరి' లో ఆరుద్రగారి రెండు గీతాలు మాత్రం చక్కగా సాగినట్లు అగుపిస్తాయి. వాటిలో మొదటిది 'ఇన్నాళ్ళకు మానవుడే దేవదేవుడు' అనేది, రెండవది 'కన్నుల నిద్దుర రాకపోతే' అనేది.

ఇన్నాళ్ళకు మానవుడే దేవదేవుడు
విన్నారా సామాన్యుడు ఆది దేవుడు
తన పలుకే నవ వేదం
తన కరుణే సుధారసం
మనిషిలోని మంచి తనం
ఎన్నటికీ పోని ధనం

అని ఆరుద్రగారు సామాన్యుడినే దేవదేవుడిగా సంబోధించారు. పలుకునే నవవేదంగా, కరుణనే అమృతం గా, మంచితనమే తరగని ధనంగా మనిషికున్న మంచి లక్షణాన్ని అభివర్ణించారు.

కన్నుల నిద్దుర రాకపోతే
పడ్డావనుకో ప్రేమలో
తిన్నది హితవే కాకపోతే
పడ్డావనుకో ప్రేమలో
అడుగులు తడబడి మాటలు పొరబడి
గుండెల దడదడ హెచ్చితే
పదహారేళ్ళు దాటిన కన్నియ
ఎదలో సూదులు గుచ్చితే
పడ్డావనుకో ప్రేమలో

అని ప్రేమలో పడ్డ కుర్రాళ్ళకు కలిగే మానసిక స్థితిగతులను, తడబడుతున్న అడుగులను, గుండెల దడదడల్ని ఆరుద్రగారు చక్కగా ఆవిష్కరించారు. ఇలా విలక్షణ గీతాలతో ఆరుద్రగారు లలితగీత విస్తారానికి చేయూతనిచ్చారు.

వేదంలా గోదావరి ప్రవహిస్తోందే తల్లీ!....

వెన్నెల వలె కృష్ణవేణి విహరిస్తుందే చెల్లీ!... అనే లలిత గీతం వీరి లలిత గీతాల్లో పేరెన్నికగన్నది.

## ఓ చరిత్రకి తెర

శ్రీ గొల్లపూడి మారుతీ రావు, చెన్నై (ఇండియా)

దాదాపు ఆరు దశాబ్దాలు చిరునవ్వుకీ, చిత్తశుద్ధికీ, రమ్యతకీ, నవ్యతకీ, తెలుగుదనానికీ, వెలుగుదనానికీ, భక్తికీ, రక్తికీ చిరునామాగా నిలిచిన ఇద్దరు జీనియస్లు -బాపూ, ముళ్లపూడి శకం ముగిసింది. ఈ తరంలో బహుశా ఇంత విస్తృతంగా, ఇంత గొప్పగా తెలుగుదేశాన్ని ప్రభావితం చేసిన జంట మరొకటి లేదేమో! విచిత్రమేమంటె ఇద్దరూ అంతర్ముఖులు. కాని వారి వృత్తి బాహిర ప్రపంచాన్ని ఆనందపరచడం. మరొక్క సందర్భమే గుర్తుకొస్తుంది. తన ప్రతిభతో, వ్యుత్పత్తితో చిత్రసీమలో అగ్రస్థానాన్ని నిలిచిన అమెరికన్ దర్శకుడు స్టీవెన్ స్పీల్బర్గ్కి పదిమంది మధ్యలో ఉండాలంటే బెరుకుగా ఉంటుందట. అందుకని హోటల్లో గదిలో కూర్చుని టీవీలో షాట్-ని చూస్తూ మైక్ పట్టుకుని చిత్రానికి దర్శకత్వం వహిస్తారని ఎవరో చెప్పారు. ఇదెంత నిజమో తెలియదు. ఏభయ్ నాలుగు సంవత్సరాల కిందట చిత్తూరులో ఆంధ్రప్రభ దిన పత్రికలో పనిచేసేవాడిని. అప్పుడు నాకు 21 సంవత్సరాలు. ఇంకా పెళ్లికాలేదు. వారపత్రికని బుద్ధవరపు చినకామరాజుగారు చూసే వారు.ఆనాటి ఆంధ్రప్రభ ప్రత్యేక ఆకర్షణ అందులో వచ్చేరచనల కంటే ఆ రచనలకు బాపూ బొమ్మలు. బాపూ నుంచి వచ్చే బంగీని కామరాజుగారు విప్పుతూంటే మేమంతా ఊపిరి బిగబట్టి ఎదురు చూసేవాళ్లం-ఆ బంగీలోంచి ఏ అపురూప దృశ్యాలు బయటపడ తాయా అని. బాపూ 65 సంవత్సరాలపాటు ఇలాంటి అభిమానుల ఆసక్తిని ఏనాడూ భంగపరచలేదు. ఎప్పుడూ తనని తాను జయించుకుంటూ కొత్తదనాన్ని ఆవిష్కరించుకుంటూ ముందుకు సాగారు. ఆనాటి కుర్ర రచయితల -ముఖ్యంగా నా కల, నా కథకి బాపూచేత బొమ్మ వేయించుకోవాలని. కారణం బాపూ కేవలం కథకి బొమ్మవేయడు. బొమ్మతో కథని సమీక్షిస్తాడు. తన అభినివేశంతో కథని మరో మెట్టు పైని నిలబెడతాడు. బాపూ చిత్రాలు జీవితానికి అద్దం పట్టవు. జీవితాన్ని సమీక్షిస్తాయి. ఎప్పుడూ కొత్త కోణాన్ని

ఆవిష్కరిస్తాయి. తరువాత నావి ఎన్ని రచనలు ఆ అదృష్టాన్ని నోచుకున్నాయో! నా నిదురపోయే సెలయేరు కథ బాపూ సెంటర్ స్ప్రెడ్ బొమ్మకి నోచుకున్న కారణానికే నా అభిమాన కథ. తరువాత నా నవలలు ఎన్నింటికో ముఖచిత్రాలు వేశారు. కథల్ని పై మెట్లెక్కిం చారు. ఆమధ్య నా ఆత్మకథకి ప్రత్యేకంగా రంగుల చిత్రం వేసి ఆశీర్వదించారు.

చిత్రలేఖనం కళ అయితే బాపూగారిది మరింత ఉన్నతమయిన కళ. కుంచెతో రేఖల్ని అతి పొదుపుగా ఉపయోగిస్తూ అతి సాంద్రమైన దృశ్యాన్ని కళ్లకు గట్టే అరుదయిన ప్రతిభ బాపూగారిది. ఇన్ని తక్కువ రేఖలతో ఇంత అద్భుతంగా రూపుదిద్దవచ్చా అని ఆశ్చర్యపోతూ, ఆనందించే పార్శ్వం ఆయన అభిమానులది.

మరొక గొప్ప ప్రతిభ. వ్రాసే వాక్యంలో వేసే బొమ్మలో ఆ వ్యక్తిరూపమేకాక, ఆ వ్యక్తి మనోభావమూ, కులమూ ప్రతిఫలించడం మరో గొప్ప కోణం. ఇలాంటి పని చెయ్యగలవారు నాకు ముగ్గురే కనిపిస్తారు. గురజాడ అప్పారావు, శివాజీ గణేశన్, బాపూ. కన్యాశుల్కంలో బ్రాహ్మణ్యంలో వెలనాటి, నియోగి తారతమ్యాన్ని సంభాషణల్లో కళ్లకు కట్టినట్టుచూపిన ఘనత గురజాడది. శివాజీ గణేశన్ కల్లుపనివారి కులం. ఆయన శ్రీవైష్ణవుడి వేషాన్ని "పరీక్షిక్కు నేరమాచ్చి" సినీమాలో చూసి పులకించాను. సముద్రంలో స్నానం చేసి, తడి ఉత్తరీయాన్ని పిడిచి భుజం మీద వేసుకుని కెమెరా వేపు నడిచివచ్చే శ్రీవైష్ణవుడిని చూస్తూ ఆ మహా కళాకారునికి నివాళులర్పించాను. నా నవల సాయంకాలమైంది ముఖ చిత్రంలో అలతి రేఖల్లో శ్రీవైష్ణవానికి మూర్తి కట్టిన అపూర్వ ప్రతిభ బాపూది. ఇది కేవలం వారి ఆలోచనా నైశిత్యానికేకాక, చిత్ర రచనా కౌశలానికి కలికితురాయి.

మంచి రచన-బాపూని రెచ్చగొడుతుంది. దానికి తనదైన కొత్తదనాన్ని జతచేయడానికి ఆయన ప్రతిభ రెచ్చిపోతుంది. ముళ్లపూడి-బాపూ బాంధవ్యం తెలుగుదనం రుచి మరిగిన ఎవరికయినా విడదీయలేని జంట. రమణ ఆలోచనని బాపూ బొమ్మ ఉద్దీపన చేస్తుందో, బాపూ రేఖలకు రమణ ఆలోచన స్ఫూర్తి నిస్తుందో ఒక జీవితకాలం పాటు ఎవరికీ అందకుండా పెనవేసుకుపోయిన జీనియస్ వారిద్దరిదీ. బాపూ ఫ్రేమ్స్ మాట్లాడుతాయి. ఆయన దృశ్యానికి నోరుంది. వినే చెవులుంటే ఆయన చిత్రాలు పలకరిస్తాయి. బాక్సాఫీసులో ఆయన చిత్రాలన్నీ డబ్బుల డబ్బాలు నింపకపోవచ్చు. కాని ఆయన చిత్రాలకు ఎదురుచూసి, తప్పక మురిసిపోయే అభిమానులు ప్రపంచమంతా ఉన్నారు. బాపూ-రమణలు శ్రీరామభక్తులు. రామాయణం అంతటినీ దృశ్యమానం చేసిన పుణ్యం ఒక్కబాపూకే దక్కుతుంది. ఆ మధ్య


THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

రమణగారు వెళ్లిపోయాక ఎవరో బాపూగారిని కెమెరా ముందు కూర్చోపెట్టగలిగారు.


రమణగారి స్క్రీన్-ప్లే లో గొప్పతనాన్ని చెప్తూ త్యాగయ్యలో ఒక సన్నివేశాన్ని వివరించారు ఆయన. శ్రీరాముడు, సీతమ్మ త్యాగయ్య ఇంటికి వచ్చారు. కిరీటాన్ని ధరించిన స్వామికి ఆఇంటి తలుపులు కురచ అయ్యాయి. కిరీటం గుమ్మానికి తగులుతుందేమో! స్వామి ఆగారు. వొంగబోయారు స్వామి. త్యాగయ్య హెచ్చరికగా రారా హే రామచంద్రా అని కీర్తన ఎత్తుకున్నారు. ఈ దృశ్యం రమణగారి ఊహ. ఆ మాటని చెప్తూంటే బాపూగారి గొంతు గాద్గదికమయింది. బాపూ భక్తి పారవశ్యానికి తార్కాణంగా మరొక చిత్రం ఎప్పుడూ నా మనస్సులో కదులుతూంటుంది. శ్రీరామ చంద్రుడు అమ్మవారి పాదాన్ని వొళ్లో పెట్టుకుని కుంచెతో పారాణిని అలంకరిస్తున్నాడు -అనురాగపూర్వకంగా. స్వామి పాదాల దగ్గర పారాణి గిన్నెను పట్టుకుని ఒక అనుచరుడు సభక్తికంగా నిలబడి ఉన్నాడు. ఆ అనుచరుడు బాపూ. ఈ చిత్రాన్ని చూసినప్పుడూ, తలుచుకున్న ప్పుడూ నాకు వొళ్లు పులకరిస్తుంది. బాపూ రమణల్ని ఎప్పుడూ శాస్త్ర వైదుష్యం ప్రత్యేకంగా ఆకర్షిస్తుంది. ఏ గొప్పతనాన్ని ఏ రంగంలో చూసినా వారిద్దరూ పులకిస్తారు. తన్మయిలయి, పసిపిల్లలయి గంతులు వేస్తారు. బాపూ కుంచె ఉరకలు వేసి కొత్త పుంతలు తొక్కుతుంది. వారి అభిరుచులు, అభిమాన గాయకులు, కళాకారుల జాబితా అనంతరం -మెహదీ హస్సన్, గులాం ఆలీ, సత్యజిత్ రే, ఇంగ్మార్ బెర్గ్మన్, బడేగులాం - యిలా ఎన్నయినా. బాపూగారు నేలమీద కూర్చుని బొమ్మ వేస్తూంటే ఆగకుండా ఓ గొప్ప కళాకారుడి గాత్రం ఆయన్ని నిరంతరం పలకరిస్తూనేఉంటుంది. బాపూగారికి మొన్న పద్మశ్రీ ఇచ్చారుగాని, కనీసం పది సంవత్సరాల కిందట వారిని పద్మభూషణ్తో సత్కరించుకోలేని కళంకం ఆ పద్మభూషణ్ పురస్కారానికి శాశ్వతంగా మిగిలిపోతుంది.

మరో గొప్ప చరిత్ర -బహుశా ప్రపంచంలో ఏ చిత్రకారునికీ దక్కనిది -వారి చేతివ్రాత ఒక బ్రాండుగా, ఫాంట్-గా తెలుగు భాషని అలంకరించడం. ఒక భాషని అలంకరించే గొప్ప అవకాశం, ప్రతిభ అందరికీ కలిసిరాదు. ఈ తరం చేసుకున్న అదృష్టం పేరు బాపూ. ఈ తరం చిరునామా బాపూ. రాబోయే తరాలు - చిత్రకారుల, కళాకారుల ప్రతిభను గుర్తుపట్టి బేరీజు వేసుకునే తూకపురాయి బాపూ. కీర్తి శిఖరం -బాపూ.

బాపూ మౌలిక కళాజగత్తులో అపురూపమయిన పరిమళం. తెలుగు భాష ఉన్నంతకాలం తెలుగుజాతిని అలా సుసంపన్నం చేస్తూనే ఉంటుంది.

## బాపుగారితో ఓ సాయంత్రం

సూర్య ప్రకాష్ గంటి, న్యూజెర్సీ



మాది అమలాపురం, నేను పుట్టింది తణుకు, పెరిగింది గుంటూరు. చాలావరకు నా బాల్యం గుంటూరులో గడపడం మూలంగా అక్కడ పుట్టకపోయిన 'మీదే వూరు?' అని ఎవరడిగనా అమలాపురం అనకుండా గుంటూరు అనడం అలవాటైపోయింది. 'ఆదేమిటయ్యా? మీరు గంటి వారు కదా! అంటే మీది గోదావరి జిల్లా కాదూ?' అని ఎవరైనా కూపీ లాగితే - 'మరేనండి! మావాళ్ళది తూగోజియండి. నేను పుట్టింది తణుకు, పగోజియండి! పెరిగింది గుంటూరండి!' అంటూ మూడుజిల్లాల యాసలు కలిపి జవాబు చెప్పేవాడిని! గుంటూర్లో మా ఇల్లు బ్రాడీపేటలో వుండేది. బోల్డంతమంది స్నేహితులతో మా ఇల్లు కళకళలాడుతుండేది. మమ్మల్ని మేం బ్రాడీపేట గ్యాంగ్ సభ్యులుగా వ్యవహరించుకునేవాళ్ళం. ఆ రోజుల్లో గుంటూర్లో పెరిగిన ప్రతివాడి హాబీలు క్రికెట్ ఆడడం, సినిమాలు చూడడం, పుస్తకాలు చదవడం. నేనూ అందుకు మినహాయింపు కాదు. మేం అభిమానించి, ఆరాధించిన వారి లిస్టు కొంచెం పొడుగ్గానే వుంటుంది. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎస్వీరంగారావు, ఘంటసాల, రఫీ, కిశోర్ కుమార్, ఆత్రేయ, ముళ్ళపూడి వెంకట రమణ, బాపు, కె.బాలచందర్... వీరందరి ప్రతిభా పాటవాల గూర్చి మిత్రుల మధ్య




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**

**Plainsboro, NJ 08536**

**609-750-7300**

**Cell Phone 732-470-4717**




# ఆత్మీయ సుమమాల

కేన్సర్ వ్యాధి నివారణకి
శస్త్ర చికిత్స అవసరంలేని
బ్రాకీ థెరపీ రూపకర్త
వైద్య బ్రహ్మ – డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

బాధతో క్రుంగి పోయే వాళ్ళని
తన వైద్యంతో
స్వాంతన కలిగించే
శ్రీ హరి – డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

లెక్కకు మిక్కిలిగా పెరిగే
కేన్సర్ కణాల్ని
వైకరణ కిరణాలతో
భస్మం చేసే త్రినేత్రుడు - డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

పరిశోధన – బాధా నివారణ – రోగ నిర్మూలన
రూపెత్తిన ధన్వంతరి - నోరి దత్తాత్రేయుడు
కేన్సర్ సొసైటీ "ట్రిబ్యూట్ టు లైఫ్" సత్కారం
ఇండియాలో డాక్టర్ నాయుడమ్మ పురస్కారం

అమెరికన్ సెనేట్ సభ్యుల సన్మానం – సాటి భారతీయుల "ఎలిక్సియర్" ప్రదానం
ఒకటేమిటి ... ఎన్నో ... ఎన్నెన్నో అంతర్జాతీయ అవార్డులూ – రివార్డులూ
తెలుగు వాళ్ళలో ధీరోదాత్తుడు
మా పిల్లలకి "హీరో"దాత్తుడు
భారత దేశానికి గర్వ కారణం
తెలుగు జాతికి "వెలుగు"కిరణం - డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారూ !!

మీ విజ్ఞానానికి వినమ్రతతో , మీ సేవాభావానికి, విశ్వ మానవాళికి మీరుచేస్తున్న మహోపకారానికి
కృతజ్ఞతతో భావితరాలకి ఆదర్శంగా నిలిచే మీ కృషికి అభినందనలతో, మీ పై అంతులేని ఆదరాభిమానాలతో
తెలుగు కళా సమితి సగర్వంగా సమర్పించే ఆత్మీయ సుమమాల – ఈ అక్షరాంజలి – అందుకోండి మరి ...

సమర్పణ: తెలుగు కళా సమితి, న్యూ జెర్సీ

దీపావళి వేడుకలు

Oct 18 - 2014


Dr. Mohammed Ali
అభినందన అక్షర మాల
విషాదం జబ్బుకి
ఆనందం మందు గోళీ
బాధల బరువుల్లో
నీరసించిన మనసుకి
నవ్వుల హోళీ
డాక్టర్ ఆలీ !!
ప్రత్యర్థి దుమ్ము దులిపే
ప్రఖ్యాత బాక్సర్
ఆ మహమ్మదాలీ
సినిమా కొచ్చినవాళ్లని
నవ్వుల్లో ముంచే
పంచ్ "కామెడీ" కింగ్
ఈ మహమ్మద్ ఆలీ !!
రేలంగీ - రమణా రెడ్డీ
రాజబాబు - అల్లు రామలింగయ్య
"కామెడీ" ఎప్పుడూ "డ్యూయెట్లే"
డాక్టర్ ఆలీ మాత్రం "సోలో" హిట్టే !!
నవ్వుల డాక్టర్ అలీ గారూ!
మీరో పది కాలాలపాటు మీ చక్కని హాస్యంతో మమ్మల్ని అలరించాలని, మీకు మరిన్ని సత్కారాలు, సన్మానాలు జరగాలని ఆశిస్తూ, శుభాభినందనలతో, శుభాకాంక్షలతో, తెలుగు కళా సమితి మీకు సాదరంగా అందిస్తున్న అభినందన అక్షర మాల
- ఇదిగో అందుకోండి
సమర్పణ: తెలుగు కళా సమితి, న్యూ జెర్సీ
దీపావళి వేడుకలు
Oct 18 - 2014

చర్చోపచర్చలు కొనసాగేవి. చదువైపోయిన తరవాత మా బ్రాడీపేట గ్యాంగు సభ్యు లందరు గూడు వదలిన చిలుకల్లాగా తలా ఒకవైపుకు వెళ్ళిపోయా రు. రకరకాల ప్రదేశాల్లో స్థిరపడినప్పటికీ, మా బ్రాడీపేట గ్యాంగ్ సభ్యుల బంధాలు, అనుబంధాలు అలా కొన సాగుతూనే వున్నా యి. ఇన్నాళ్ళైనా మా బంధాన్ని లక్కలా కలిపి వుంచింది ఆనాడు మేం అభిమానించిన మా హీరోలే!

"ఇవ్వాళే యూట్యూబులో ముత్యాలముగ్గు మళ్ళీ చూశాను. అల్లు రామలింగయ్య భలే చేశాడు కదూ!". "సంపూర్ణ రామాయణంలో ఎస్వీరంగారావు విలాపం అంత అద్భుతంగా రావడానికి ముఖ్య కారణం ఎవరు? రమణా? బాపూనా?" "అందాలరాముడు 'తీతా' లాగా ఓవరేక్షన్ చెయ్యకు!". "వాడికీ మధ్య డబ్బు చేసి కళ్ళు నెత్తికెక్కాయిలే!" "అలోవ్... ఆలో... ఆలో... లోలో... బాగున్నావా?" - "అన్నది నీవేనా? విన్నది నేనేనా ?" అయ్యా! మా కమ్యూనికేషన్ ఇలా వుంటుంది! మా చిన్నప్పటి హీరోలు మా ఆలోచనల్ని అంతగా ప్రభావితం చేశారు. ఇదో చిన్న కోతి కొమ్మచ్చి! ఇప్పుడు అసలు కధకు దూకుదాము.

అది శుక్రవారం సాయంత్రం. అప్పటికే నా భార్య అరుణ నుండి రెండు టెక్స్ట్ మెసేజ్-లు. 'శిరీష పెందరాడే బయలుదేరి రమ్మంది, రెండు సినిమాలు చూడాలిట! అవి - శ్రీరామరాజ్యం, లవకుశ. రెండూ చూస్తేగానీ ప్రొద్దున దోశలు పెట్టనంది! మరి నీ ఇష్టం.' అమ్మయ్యో! ఏది వదులుకోగలం. బాపు రమణల నూతన సృష్టి శ్రీరామరాజ్యం, ఘంటసాల అద్భుత సంగీత వృష్టి లవకుశ. ఈ రెండింటికీ సరితూగే మిరపకాయ్‌బజ్జీ, మా గుంటూరు ఆనంద భవన్ దోసెను మరిపించే మధు వేసే దోసె, దానికి తోడు శిరీష చేసే పచ్చడీ! మల్టిపుల్ చాయిస్ కు అలవాటు పడ్డ మనసు వెంటనే 'ఆలాఫ్ ద ఎబౌ' అనేసింది.

హడావుడిగా పని చుట్టేసి 'ఏ నిముషానికి ఏమి జరుగు నో!' అని పాడుకుంటూ హాస్పిటల్ నుంచి ఇంటిదారి పట్టాను. మన సెంత రెడీగా వున్నా, దేహం దానితో పోటీపడే వయసుకాదు గదా! కొంచెంసేపు టీ తాగుతూ రెస్ట్ తీసుకోవాలనిపించింది. అంచేత 'వివిధభారతి' ఎడ్వర్టైజ్-మెంట్ లాగ తలుపు తీసుకుని, "నేవచ్చే సా" అనుకుంటూ వెళ్ళి సోఫాలో కూర్చొబోయాను. ఇంత లోనే వచ్చింది అరుణ. 'ఇప్పుడు టీ గీ జాన్తా నై! టైం వేస్టై పోతుంది. అర్జంటుగా రెడీ అయ్యి బయల్దేరాలి. కావాలంటే కార్లోనే టీ తాగుతూ రిలాక్స్ అవ్వచ్చు.' అంటూ - నేను జవాబిచ్చే అవ కాశం యివ్వకుండా లోపలకెళ్ళిపోయింది. నెమ్మదిగా, నిట్టూ రుస్తూ లేచి 'శ్రమజీవికి జగమంతా లక్ష్మీనివాసం' అని పాడుకుం టూ బాత్రూంలోకి నడిచాను.

తూచ్! ఇప్పుడు మరో శాఖా చంక్రమణం!

***అవి నేను గుంటూరు మెడికల్ కాలేజిలో చదివే రోజులు ...***

( ఇప్పుడు మొహం మీద చక్రాలు తిరుగుతాయనమాట -అంటే ఇదో ఫ్లాష్-బాక్)

మా అన్నయ్య సుబ్రహ్మణ్యం నాకు రెండేళ్ళు సీనియర్. ఇంట్లో అమ్మకి అన్ని పనుల్లో సాయంగా వుండేవాళ్ళం. పని మనిషి రానప్పుడు నేనూ, అన్నయ్య పనిమనిషి అవతారంలోకి మారిపొయ్యేవాళ్ళం. 'ఆడుతు పాడుతు పని చేస్తుంటే అలుపూ సొలుపేమున్నది!' అని పాడుకుంటూ అంట్లు తోమడం, ఇల్లు చిమ్మడం లాంటి పన్లన్నీ చేసేవాళ్ళం. మా ఇంట్లో బావి లేదు. మునిసిపాలిటీ కుళాయిలో నీళ్ళు రానప్పుడు ఎదురింట్లోంచి బకెట్లతో నీళ్ళు తెచ్చేవాళ్ళం. యిలా నీళ్ళు మోసేప్పుడు మా అన్నయ్య-'ధనమేరా అన్నిటికి మూలం!' అనే పాట ఎత్తుకునే వాడు, నేను బకెట్టుతో పాటుగా పాట కూడా అందుకునేవాణ్ని! అలా-అరిగిపోయిన గ్రాఫైటు రికార్డులా మాకు వచ్చిన ఏకైక చర ణం 'శ్రమజీవికి జగమంతా లక్ష్మీనివాసం!' పదేపదే పాడు కుంటూ పని పూర్తిచేసేవాళ్ళం. నో - అదీ కథ!

ఇప్పుడు మళ్ళీ కథలోకి. (బాపు)-రమణాజీ గారి కోతి కొమ్మచ్చి ప్రభావం – ఈ బ్రాంచ్ జంపింగ్-లు.

స్టీవ్ జాబ్స్ ధర్మవా అని ఐ-ఫోన్ సాయంతో మొత్తానికి తక్కువ సమయంలోనే వారధులన్నీ దాటుకొని మళ్ళీ రోడ్డుమీద పడ్డాము శిరీష-మధుల ఇంటికి చేరుకోడానికి. కారెక్కగానే చిన్న కునుకు వేద్దామనుకున్న అరుణ కుట్రని - ఘంటసాల సాయంతో భగ్నం చేశాను! గంటన్నర జుగల్బందీ తరువాత ఎట్టకేలకు మాకు అత్యంత యిష్టమైన 'వారాంతపు నివాసం' చేరుకున్నాం. అక్కడ మాకోసం ఎదురుచూస్తున్న శిరీష, మధులు మాకు ఆత్మీయ స్వాగతం పలికారు. అప్పుడే చేసిన వేడి వేడి మిరపకాయ బజ్జీల్ని గుంటూరుస్టైల్లో ప్లేట్లల్లో పెట్టింది శిరీష. ఆ ప్లేట్లు తలా వొకటి చేజి

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

క్కించుకున్నాం. 'రండి రండి ఫస్ట్ షో స్టార్టింగ్' అంటూ హోమ్ థియేటర్ వైపు దారితీసింది శిరీష.

అబ్బ! భలే!! మిరపకాయ్‌బజ్జీలు! మరో కొమ్మ జంపింగ్ కి నా మనసు రెడీ. కానీ ఎన్ని కొమ్మలో - ఇప్పటికే అనేక కొమ్మలు దూకి అలసిపోయింది కోతి. ఇంక దూకే ఓపిక లేదు. – సో నో మోర్ 'కో.కొ.' ఎంజాయ్ మెరపకాయ్ బజ్జీ ...

'శ్రీరామరాజ్యం' రెండున్నర గంటల్లో ముగిసింది. బాపు రమణల ప్రతిభను మెచ్చుకుంటూ - 'అయ్యో! రమణ గారు వెళ్ళిపోయారే!' అని భాధపడుతూ భోజనానికి కూర్చున్నాం. ఆ డైనింగ్ రూము నలువైపులా బాపు చిత్రాలతో చూడ ముచ్చట గొలుపుతుంది. ఆ చిత్రాలు బాపుగారు శిరీష, మధుల ఇంటికి వచ్చినపుడు వేసియిచ్చినవి. నాకక్కడ ఆ బొమ్మల మధ్య కూర్చుంటే అచ్చు బాపు డ్రాయింగ్ స్టుడియోలో కూర్చున్న అనుభూతి! అందరం భోజనం చేస్తున్నాం. నేను ఎప్పట్లాగే బాపు-రమణల గురించి ఏకబిగిన ఉపన్యాసం దంచేస్తున్నాను - 'చెయ్యి ఎండిపోతుంది తినవోయి!' అని కళ్ళతో మా(కొ)ట్లాడుతున్న అరుణను పట్టించుకోకుండా. ఇదంతా గమనిస్తూ మధు తనలో ముసిముసిగా నవ్వుకుంటూ తన సెల్ ఫోన్లో ఏదో చూసుకుంటున్నాడు. అరుణ, నేను, శిరీషా - బాపు కార్టూన్లు, రమణ జోకుల గురించి మాట్లాడుకుంటూనే వుండిపొయ్యాం. మా సంభాషణ చిన్నగా నవ్వుకుంటూ ఫాలో అవుతున్న మధు - "ఇందాకటినుంచి బాపు భజన చేస్తున్నావుగా! బాపుగారు లైన్లో వున్నారు! మాట్లాడు" అంటూ తన చేతిలోని ఫోన్ నాకిచ్చాడు. అవతల నుంచి "హలో" అని వినపడింది. బాపురే! బాపునా? ఒక్కసారి కళ్ళు బైర్లు కమ్మినట్లయింది.

ఒకక్షణం తరవాత తేరుకొన్న నాకు అర్ధమైంది, మా సంభాషణ వింటున్న మధు - బాపుగారితో నా "బాపు-రమణ"ల వీరాభిమానంగూర్చి చెప్పి ఆయనతో మాట్లాడిస్తున్నాడని. మనసంతా ఆనందం, తడబాటు, తొందర! ఒక్కసారి గట్టిగా ఊపిరి పీల్చి బాపుగారితో చెప్పడం మొదలుపెట్టాను. బాపుగారి బొమ్మలతో నా అనుబంధం ... నా రమణగారి రచనల ఇష్టం ... సాక్షి నుంచి శ్రీరామరాజ్యం వరకు వారు తీసిన సినిమాల గూర్చి ... శంకర్ మహదేవన్ బ్రెత్‌లెస్ స్టైల్లో! అవతలవైపు నుండి సమాధానం వచ్చేలోపే – "వుంటానండీ! చాలా సంతోషం!" అని ఫోను


Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

732-246-7171
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

# BALACHANDAR JAYARAMAN CPA LLC

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**719 Inman Avenue, Suite # 201, P.O. Box 117**
**Colonia, NJ 07067**
**www.jayaramancpa.com**

**Email: Bala@JayaramanCPA.com**
**732-943-7605 (Tel)**
**732-539-0924 (Cell)**
**732-909-7122 (eFax)**

**Member: AICPA**
**Member: NJSCPA**
**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

## Prompt & Individual Attention by a CPA

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning, Preparation and Representation*
- *Accounting and Auditing Services*
- *New Business Consultation*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*

*For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL BALA JAYARAMAN CPA @ 732-943-7605*

మధుకిచ్చేసాను. అప్పుడుగానీ తెలీలేదు నేను చేసిన పొరపాటు! నాఆనందంలో, ఎక్సైట్‌మెంట్లో బాపుగారిని మాట్లాడనీకుండా ఒకటే వాగేశాను. నా నాన్‌స్టాప్ సోదికి ఆయన ఏమనుకున్నారో కదా! బాపుగారు ఎంత మితభాషి అయినా నాతో కనీసం రెండు ముక్కలైనా మాట్లాడేవారు కదా! ఆయన గొంతు వినే గోల్డెన్ చాన్స్ మిస్సయ్యాసే!'అని నన్ను నేను తిట్టుకుంటూ బాధ పడుతుండగా ... మధు మళ్ళీ ఫోను నాచేతికిచ్చాడు.

"మైడియర్ సూర్యం గంటి! బాపుగారు ఫోన్ చేశారు. నీ ఇంటిపేరు విని ఆయన నిన్ను కొన్ని వివరాలు అడుగుదా మనుకున్నారట. నువ్వేమో ఆయనకి మాట్లాడే చాన్సే యివ్వ లేదట! నీకు మద్రాసులో డాక్టరు గంటి వినాయకరావుగారు తెలుసా? అని అడుగుతున్నారు" అన్నాడు. ఈసారి ఆనందంతో ఎగ్గిరి గంతేశాను. 'వావ్! ఏమి నా భాగ్యము! నాతో మాట్లాడలని స్వయంగా బాపు గారే ఫోను చేసారు!'

ఈసారి మాత్రం పూర్తిగా ఆయన్నే మాట్లాడనిచ్చాను. వారడిగిన వివరాలకి 'బుద్ధిమంతు డు'లా సమాధానాలిచ్చాను. శ్రీ గంటి వినాయకరావుగారు మా అమ్మకు స్వయానా మావయ్యనీ, మేం మద్రాస్ మైలాపూర్‌లో కచేరిరోడ్‌లో వుండేవాళ్ళమనీ, అప్పటికి నేను పుట్టలేదనీ చెప్పాను. బాపుగారు సంతోషంగా 'అలాగా!' అన్నారు. ఆ తరువాత ఆయన కేసరి హైస్కూల్, కపాలీ టెంపుల్, రామక్రిష్ణమఠ్, శాంథోం చర్చి గూర్చి ఎన్నోవిషయాలు మాట్లాడారు. ఈసారి మాత్రం - నేను "అవునండి! తెలుసండి! మా అమ్మగారు చెప్పేవారండి!" అని మాత్రమే అన్నాను (ఇందాక చేసిన పొరబాటు మళ్ళీ చెయ్యదల్చుకోలేదు). అవతలవైపు బాపుగారు మాట్లాడుతూనే వున్నారు. అమృతాంజనం, ఆంధ్రపత్రికల యజమాని శివలెంక శంభుప్రసాద్ గారు, వారి అబ్బాయి శివలంక రాధాకృష్ణ గురించి ఎన్నో విశేషాలు ఆయన చెబుతుంటే శ్రద్ధగా విన్నాను. ఇంకొన్ని సంగతులు మాట్లాడి - 'మంచిదండీ! మీ మూలంగా ఇవ్వాళ నాకిష్టమైన విషయాలు గుర్తుచేసుకొన్నాను. చాలా ఆనందంగా వుంది!' అని ముగించారు బాపుగారు. అప్పటికి సమయం రాత్రి రెండు దాటింది. అందరూ పడుకోడానికి లేచారు. నాకు మాత్రం నిద్ర పట్టలేదు. ఈ రోజు నా జీవితంలో మరిచిపోలేని అపురూప మైన రోజు. ఎంతోకాలంగా ఇష్టంగా అభిమానించే వ్యక్తితో సంభాషణ జరిపినప్పుడు ఎవరికైనా ఇట్లాగే వుంటుందేమో! తెలుగునాట ఎన్నో దశాబ్దాలుగా తన గీతకీ, (సినిమా) తీతకీ అసంఖ్యాకమైన అభిమానుల్ని తయారుచేసుకున్న బాపుగారు, ఇవ్వాళ నాలాంటి ఒక సాధారణ వ్యక్తితో కులాసాగా, సరదాగా సంభాషించగలిగారంటే, అది ఆయన గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం. బహుశా ఈ లోకంలో అసాధారణ వ్యక్తులే సాధారణంగా వుంటారేమో!

నా ఈ అనుభూతిని వెంటనే మా బ్రాడీ పేట గ్యాంగుతో పంచుకోవాలి ఎప్పుడు తెల్లవారుతుందాని ఆలోచిస్తూ తెలీకుండానే నిద్రలోకి జారుకున్నాను.

ఇవ్వాళ బాపు-రమణలు మనమధ్య లేకపోవచ్చు. కానీ వారు తెలుగువాడికి వదిలేసిన రాతలు, గీతలు, సినీ తీతలు ఒక తరగని సంపద. అవి తెలుగు భాష వున్నంత కాలం నిలిచే వుంటాయి. అందుకు తెలుగు లోకం వీరికి ఎంతైనా ఋణపడి వుంది. (బాపుగారు ఇంకలేరన్న వార్త విని, వారితో నాఅనుభవాన్ని మీతో పంచుకుందామని నేను చేసిన ఈ ప్రయత్నం బాపు-రమణలకొక చిన్న నీరాజనం. – గంటి సూర్య ప్రకాష్)

| TFAS 2014 Deepavali Celebrations Account | | | | |
|---|---|---|---|---|
| collections on 10/18 | $ 23,422.00 | | EBPAC auditorium: | $ 8,659.75 |
| Pledges (due) | $ 4,600.00 | | Venue for competitions: | $ 1,070.00 |
| | | | food expenses: | $ 4,500.00 |
| | | | Artists airfare: | $ 1,507.00 |
| | | | Artists hotel: | $ 450.00 |
| | | | artists remuineration: | $ 7,200.00 |
| | | | competitions foods: | $ 160.00 |
| | | | trophies,online tkts and flyers: | $ 2,027.75 |
| | | | sound system: | $ 1,100.00 |
| | | | misc (firemarshal+tips): | $ 220.00 |
| Total Income | $ 28,022.00 | | Total Expenses | $ 26,894.50 |
| Net Income | $ 1,127.50 | | | |



# For the if in life®



**Employee Benefit Plans**
**Executive Benefit Plans**
**Pension & Profit Sharing Plans**
**401(k), 403(b), SEP, 412(i) Plans**
**Health Insurance**
**Business Buy Sell Insurance**
**Commercial Insurance**

**Life Insurance**
**Long-Term Care Insurance**
**Disability Income Insurance**
**IRA, Roth IRA & Annuities**
**Retirement Planning**
**Estate Conservation Strategies**
**Auto and Home Insurance**



**George Joseph**
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378

**MetLife®**

**One Blue Hill Plaza, 2nd Floor**
**P.O Box 1666, Pearl River, NY 10965**
**www.joseph.metlife.com**

**Tel. : 845-620-3115**
**Cell. : 845-323-3666**

**Get a Quote FREE**

Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175. Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.

L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

**అందం**

పూసేటి పువ్వుల మీద
కురిసేటి చినుకే పడితే
ఎంత అందమే పిల్లా ! ఎంత అందమే
నీతోడు నేనై ఉంటే అంటే అందమే
పైనున్న ఆకాశంలో ఇంద్రధనుస్సు
రంగులు పూస్తే ఎంత అందమో
ఒకరికి ఒకరం నువ్వు నేను
రంగుల వర్షమే ఇక
సముద్రపు అంచుల నడుమ
మెరిసేటి మొక్కే ఉంటే ఎంత అందమో పిల్లా !
నీ ఎదలో నేనే ఉంటె అంతే అందమే ...
అంతే అందమే
చిరుగాల్లో కొమ్మ రెమ్మ పూలై వీస్తే
ఎంత అందమో పిల్లా!
నా మదిలో నువ్వే వీస్తే
అంతే అందమే
ప్రేమించే మనుషుల మధ్య కలిగేటి హావభావాల్
ఎంత అందమో పిల్లా !
నీలో నాలో కలయిక మధ్య అంతే అందమే
సీతా రాముల జంట సిరులొలికే ప్రకృతి పంట
ఎంత అందమో
నీలో నాలో జన్మల బంధం అంతే అందమే

**యుగళగీతం**

అతడు: గుండెను తాకిందే నీ అందం
గుండే గూటిలో దాగుందే ప్రేమ బంధం
ఆమె: మనసే కోరేలే నీతో స్నేహం
ని మమతే నాహృది లో పదిలం
చరణం:
అతడు: గుబురులో దాగున్న ప్రేమ పావురం
చెప్పాలని ఉందే నీతో ఓ తాపం
ఆమె: మనసే కోరే నీ స్నేహం
ఎదనే తాకేదో చెప్పు ఓ నిజం ||గుండెను||
అతడు: ప్రకృతితో పందిరి మనకై వేయిస్తా
చిలుకల పలుకులతో పరిణయమే ఆడుతా
వర్షపు చినుకే తలంబ్రాలుగా పోయిస్తా
ఆమె: ఏడడుగుల బంధం నీ తోనే వేయిస్తా ||గుండెను||



ఈ అబ్బాయి పేరు రమేష్ నాయక్. లంబాడి కుటుంబం. అతని తల్లిదండ్రులే కాదు ముందు తరాల వాళ్ళు ఎవ్వరూ బడికి వెళ్ళలేదు. తల్లి తండ్రులు తక్కిన కుటుంబం అంతా ఇంటిదగ్గర 'లంబాడి' భాష మాట్లాడుకుంటారు. పదోక్లాసు వరకూ చదువుకున్నాడు. తండ్రి వాచ్ మాన్. తల్లి పనిమనిషి. ఇద్దరు హైదరాబాదులో ఉంటూ పనిచేసుకుంటున్నారు.రమేష్ ప్రస్తుతం ఒక భవననిర్మాణ కంపెనీలో పని చేస్తున్నాడు. తల్లిదండ్రులకి వాళ్ళ పనుల్లో సాయం చేస్తుంటాడు. పైన ఉన్న పాటల లాంటివి రెండు మూడు వందలు రాసి పెట్టుకున్నాడు. తను బాగారాస్తానని, తనకు మంచిరోజులు ఉన్నాయని ఆశగా వాటి కోసం ఎదురుచూస్తున్నాడు. రమేష్ ఎంత బాగా రాస్తున్నాడు అన్నది ఇక్కడ ప్రశ్నకాదు. ఇలాంటి పరిస్థితులలో పెరిగి తను రాసే ఈ పాటలని తెలుగు మాటల్లోనే రాయడం అన్నది నన్ను బాగా ఆకర్షించింది.

– శ్రీమతి రాధ కాశీనాధుని




**AAA CHECKER**
**Airport taxi & Limo Service**
☎ CALL (732) 486-5161; (732) 689-0161
WWW.AAACHECKER.COM
aaachecker@gmail.com

**ఆడపిల్ల -అమృతం**

**మనోహర బోగ**

ఆడపిల్లనమ్మా
అమృతం కురిపించే జాజి కొమ్మనమ్మా
స్వచ్ఛమైన తెల్లదనానికి రూపమైన
విరజాజులలో విరబూసిన వెన్నెలమ్మా
ఆడపిల్లనమ్మా
అమృతం కురిపించే జాజికొమ్మనమ్మా
దోబూచులాటలకు
చందమామ దొంగచూపులకు
పులకించే హృదయము నాదమ్మా...
ఆ హృదయపు తలపులకి
వయ్యారాలు నేర్పించేది నేనమ్మా
అది నేనమ్మా ...
ఆడపిల్లనమ్మా
అమృతం కురిపించే జాజికొమ్మనమ్మా
మంచుపల్లకి కలల రూపమై
ఆ కలలో రాణినై నేనై
పరదాల జాటున తలవంచిన
చిత్రమే నాదమ్మా....
ఆడపిల్లనమ్మా
అమృతం కురిపించే జాజి కొమ్మనమ్మా
విరజాజులలో విరబూసిన
వెన్నెలమ్మా ||

**బాలల నెహ్రూ**

**దూపాటి శేషుకుమారాచార్యులు,**

**హైదరాబాద్ (ఇండియా)**

పెదవులపై చెరుగని నవ్వు
గుండె పై నిలిచిన గులాబి
వనాన పరిమళాలు చిమ్మే
చిన్నారులతో ఆడే ఆటలు
వెలుగులు నింపెను ముదముగ
బాలల కన్నుల లో
గులాబీలు పూయించి
చిన్నారు ల నుదిటిపైన
ముచ్చట గొలుపగ
ముద్దాడు భారత ప్రధాని!
పిల్లలహృదయలను దోచుకొన్న
బాలల నెహ్రూ పుట్టినరోజే నేడూ.
భరతావని పులకించిన రోజే నేడు

**బొమ్మల బాపు**

**సరోజాకృష్ణ**

బాపు రమణల స్నేహం
మాపు లేదు రేపు రాదు
బాపుకు భాగవతమన్న ప్రేమ
రమణకు
రామాయణమన్న ఇష్టం
బాపు బాసిన గాని వారి
బొమ్మలు వాడ లేదు
భాగవత రామాయణాలే
బాపు కదలని చిత్రాలు
అవే వారి చలన చిత్రాలు
మురిపించే ఈ చిత్రాలు
నిలిచాయి మనహృదయాన
రమణ ముందుగ వెళితే
బాపు చేరెను ఆ తర్వాత
అదే మార్గాన స్వర్గానికి
వారిద్దరి అంతిమ యాత్రకు
వారి ఆత్మకు శాంతి శాంతి

---

**తెలుగు జ్యోతి ప్రకటదారులను ప్రోత్సహించండి**

**ఆర్థిక పరిపుష్టికి సహకరించండి**


# Simhadri M Gupta MD

## Board Certified in Neurology since 1998

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772



Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

## ఓ వర్షం వెలిసిన సాయంత్రం

మమత

ఒక చిన్ని వాన నీటి మడుగు
పక్కన కాస్త ఎడంగా నిలబడిన
నా చేతిలో
గిజగిజలాడుతోంది చిట్టి చెయ్యి.
"ఇదిగో ఇక్కడే
ఐదు నిమిషాలు నిలబడదాం.
ఒక్క పాపైనా, బాబైనా ఇందులోకి దిగితే,
అదిగో ఆ పక్కన దీనికంటే పెద్ద మడుగు.
అందులో ఎంతసేపైనా ఆడుకోనిస్తాను."
వాళ్ళ అమ్మల చేతులు పట్టుకుని
డే కేర్ బయటకు వస్తున్న పిల్లల్ని
ఒక్కొక్కరిని ఆశగా చూస్తూ నిలబడిన
నాలుగేళ్ళ నా పాపను ఒదిలి
నాలోకి వెళ్ళిపోయాను.
నాకే, ఎందుకిలా
అతను, అతని అమ్మా, నాన్న,
అక్క చెల్లెళ్ళు, వాళ్ళ భర్తలు, పిల్లలు
ఇక వీళ్ళే నా ప్రపంచం అనుకున్నా,
అందులో
నాదంటూ
ఒక గౌరవనీయ స్థానం కోసం
నాదంటూ ఒక్క నిమిషం కోసం
నాదంటూ ఒక ప్రేమ కోసం
ఈ వెంపర్లాట.
ఊపిరి సలపకుండా
కరిగిపోతున్న
నా ఉనికిని చూసుకుని
కలవరపాటును
కాస్త పంచుకున్నందుకు
విసుగుపడి
తోడుంటానన్నవాడు
బాధ్యత మరచి
ఇంకో జోడీ వెతుక్కుంటే,
కాసేపు క్షమిస్తూ, కాసేపు శపిస్తూ
నేనే, ఎందుకిలా?
అప్పటిదాకా నా చెయ్యి
విడిపించుకో చూస్తున్న చిట్టి చెయ్యి
నా చేతిలో బిగుసుకు పోయింది.
"ఇక వెళ్దామా?
ఎంతో మందిలానే మనమూ!"
నాకు నేను కటువుగా
సమాధానం చెప్పుకుంటూ
నా అసహనాన్ని కొంచెం తనపై చల్లుతూ
ముందుకు అడుగేసిన
నా చేతిలోంచి చెయ్యి లాక్కుని
మడుగుల వైపు ఒక్క క్షణం ఆసక్తిగా
చూసినా
వాళ్ళ అమ్మల వెంట
మారు మాటాడక వెళ్ళిపోతున్న పిల్లలను
ఆశ్చర్యంగా, భయంగా
నీళ్ళు నిండిన కళ్ళతో గమనిస్తూ
"అమ్మా, ఎందుకలా
వాళ్ళు చూసినా చూడనట్లు,
రెక్కలున్నా ముడుచుకుని ..."
పూడుకుపోయిన తన గొంతులోంచి
వచ్చింది నా వంద సంకోచాలకు
ఒక్క సమాధానం.
తన చేతికి నా చేయి అందించాను,
"పద తల్లీ, మనం ఆడుకుందాం
రెండు మడుగుల్లోనూ."
పాప కేరింతలకు తోడుగా
అప్పటిదాకా గుబురాకుల్లో దాక్కున్న
వాన చినుకులు జలజలా రాలాయి.

("fly, fly, my butterfly" అంటూ నాకు ధైర్యం చెప్పే నా ఆరేళ్ళ చిట్టితల్లి అనన్యకు.)





**Bayshore Ophthalmology, LLC**





**SUREKHA COLLUR, MD FRCS**
*Board certified Ophthalmologist*
**Fellowship trained in Glaucoma**
NJ Top Docs
New Jersey's Total Healthcare Resource

**MEGGAN C. HEINZ , OD**
*Doctor of Optometry*
**Lic#27OA00597902**
**OM#27OM00040802**

**CATARACT ▪ GLAUCOMA ▪ EYELIDS ▪ PRK ▪ MULTIFOCAL LENS IMPLANTS**
**Femtosecond Laser Assisted Cataract Surgery**

**Visit Our Onsite Optical Shop**
**Evening Hours and Saturdays**
*YOU CAN MAKE APPINTMENTS VIA OUR WEBSITE*
www.bayshoreophthalmology.com

We Offer CareCredit Low Monthly Payment Plans

*719 North Beers Street • Holmdel*
**732 264 6464**

Like us on Facebook

# ఇప్పుడు కవిత్వంలో మనమెక్కడున్నాం

నిఖిలేశ్వర్

ఆరేడు దశాబ్దాల మీదుగా పయనించిన మన సమకాలీన తెలుగు కవిత్వం ఒక సజీవప్రవాహం!ఈ ప్రవాహంలోని ఆటుపోటుల మధ్య కొందరు కవులు మాత్రమే తమ సత్తాను నిరూపించుకోగలిగారు. మరికొందరు పదాల అల్లికతో, ప్రాసల గారడీతో చప్పట్లు కొట్టించుకొన్నారు. ఇక సామాజిక – రాజకీయ అవగాహన లోపించిన కొందరు అంతే త్వరగా కాలగర్భంలో కలసిపోయారు.ఆత్మ సంతృప్తి కోసమే రాయాలనుకునే కవులు ఎటూ తోచని స్థితిలో ఏదో ఒకటి రాస్తున్నారు. తమ భావజాలాన్ని సంక్లిష్టంగా వ్యక్తీకరించి చివరికి “ఎవరికీ అర్థంకాని నా కవిత్వం ఎవరిని ఉద్ధరించడాని” కని మానుకున్నారు. ఇక మానవీయ సంవేదనను గుండెలకు హత్తుకునేలా వ్యక్తం చేసిన కవులు ఏ కాలంలోనైనా స్వల్పంగానే ఉంటారు. దృశ్య-శ్రవ్య అనుభవాలను అంతే గాఢంగా అక్షరీకరించేవారు కూడా కొందరు మాత్రమే! వచన కవితా ప్రక్రియలో రచనలు చేస్తున్నవారు ఈ రోజు వందలాది సంఖ్యలో ఉన్నారు. వీరిలో చాలా మంది ఏదో ఒక అంశంపై వెంటనే స్పందించి, పత్రికలను ఎక్కేయాలనే ఆదుర్దాకొద్ది వ్యాసరచన సరళిలో రాసి కవిత్వమని భ్రమపడుతున్నారు. సుప్రసిద్ధకవులు కొందరు నిస్సారమైన కవితలతో గతకీర్తి పెట్టుబడిగా ఉద్బోధలు చేస్తున్నారు. సమాంత రంగా మరో వైపు పునరుద్ధరణ ధోరణితో పద్యరచనను ప్రోత్సహించాలని, పౌరాణికగాథలను – కులీనవాదాలను తిరగదోడుతూ, అదే మన సంస్కృతి పరిరక్షణ అని ఊదరగొడుతున్నారు.

కవిత్వ రూపమేదైనా సమకాలీనతను, ఆధునిక హేతువాదస్పృహను కోల్పోతే ఆకవిత్వానికి ప్రాసంగికత ఉండదు. ఉద్యమశీలిగా నిరంతర చైతన్యంతో ప్రజలను స్పందింపచేసిన తెలుగు కవిత్వం – భావ, అభ్యుదయ, దిగంబర – విప్లవ భావజాలంతో సాహిత్య సామాజిక దిశలను స్పష్టంగా చూపించింది. ఆయా చారిత్రక దశల్లో ప్రజా ఉద్యమాల కనుగుణంగా వివిధ అస్తిత్వ పోరాటాలతో నూతన అధ్యాయాలను లిఖించింది. ముఖ్యంగా గత పాతికేళ్ళ కవిత్వాన్ని నిశితంగా పరిశీలించినప్పుడు, తెలుగు కవిత్వ దశ – దిశ మారిపోయిన వాస్తవాన్ని అర్థం చేసుకోగలం! వివిధ అస్తిత్వవాదాల మధ్య కొనసాగుతున్న సంభాషణలో, ఎన్నోవాద – వివాదాల చర్చలతో ప్రస్తుతం కవులు అనేక పాయలుగా – గ్రూపులుగా విడిపోయారు. కులం, ప్రాంతం, బాల్యం, ప్రపంచీకరణ, పర్యావరణ, మతం మొదలైన సమస్యల చుట్టూ కవిత్వం పరిభ్రమిస్తున్నది. వీటి ప్రమేయం లేకుండా అనిబద్ధకవులుగా చలామణిలో ఉన్నవారు కొందరు, తామే అచ్చమైన కవిత్వం రాస్తున్నామ


NJ State Inspection Facility

ULTRA SERVICE CENTER

ROUTE 1 SUNOCO
PROFESSIONAL AUTOMOTIVE SERVICE

Complete Auto Repair....
European & Asian

Brakes
Exhaust
Electrical
Tune-Ups
Front End
Transmission
Engine Overall
Trans Tune-Ups
Diagnostic Work
Air Conditioning Service

Ram Dronavalli
ram@route1sunoco.com

386 US Highway 1
Edison, New Jersey 08817
Tel: (732) 985-3665
Cell: (732) 670-7453

www.route1sunoco.com



ని, తమ అంతరంగాల చీకటి గదుల్లో తచ్చాడుతు న్నారు. కోల్పోయిన తమ గతంలోని ఆనందాన్ని – మాధుర్యాన్ని లేదా విషాదాన్ని ఏకరువు పెడుతూ వ్యక్తిగత ప్రతీకలు – ఉపమానాలతో తమకు మాత్రమే అర్థమయ్యే కవిత్వం రాస్తున్నారు. ఈ కవుల రచనా ప్రక్రియకు (ఉత్పత్తికి) ఎలాంటి ఎరువు – విద్యుత్తు అక్కరలేదు.

ఇక ఈ దశలోనే గతానుగతికంగా వచ్చిన ధోరణు ల గురించి క్లుప్తంగా ప్రస్తావించి ఒక అంచనాకు రావాలనుకుంటే – సామాజిక న్యాయం కోసం, ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా దళిత సాహిత్యోద్యమం ఈ దశలోనే పురోగమించింది. కవితాపరంగా కొందరు శక్తిమంతమైన అభివ్యక్తి నివ్వగలిగారు. దళిత కులాల స్పృహకు చైతన్యానికి ఫూలే–అంబేడ్కర్ – మార్క్స్ తాత్త్వికత ఒక దిశను చూపించింది. అట్టడుగు ప్రజల వేదనలకు – ఆకాంక్షలకు గొంతునిచ్చింది. అయితే వర్గీకరణ గొడవల్లో అనవసర రాద్ధాంతం చేసుకున్నారు కొందరు దళితకవులు. సమాంతరంగా స్త్రీ వాద కవిత్వం 'దేహరాజనీతి' అధిగమించే క్రమంలోనే – నిస్సంకోచంగా తమ శరీరబాధలను–అవమానాలను గాధలను బలంగా వ్యక్తం చేస్తూ పురుషాధిక్యతను సవాలు చేయగలిగింది. అనేక కోణాల్లో ప్రసరించిన 'స్త్రీవాదం' చివరికి పునరావృత్తమై స్తంభించిపోయింది. సామూహిక సామాజిక పోరాటాలను విస్మరించి వ్యక్తిగత పరిష్కారాలకు – పురస్కారాలకు పరిమితమైపోయింది.

మరోపాయ– మైనార్టీ అస్తిత్వవాదం. ముస్లిం సోదరుల ఆత్మనివేదన, సాంఘిక వివక్ష (మతపరంగా) కు ప్రతి రూపమే తెలుగులోని ముస్లింకవిత, సాంస్కృతికంగా–భాషాపరంగా ఈ మైనార్టీ కవిత్వం తన విలక్షణత ను కొంతమేర నిరూపించుకుంది. అయితే అవసరాన్నిమించిన ఉర్దూ పద బాహుళ్యంతో కవితాభిమానులకు అర్థం కాకుండా, అధోపీఠికల (footnotes) అవసరాన్ని నొక్కి చెప్పింది. కొంతకాలంగా ప్రాంతీయ అస్తిత్వ సమస్యల నేపథ్యంలో ఆయా మాండలిక పద ప్రయోగాలతో కవిత్వం వచ్చింది. తెలంగాణ ప్రజలు తమ ప్రాంతీయ సంస్కృతి పరిరక్షణకు ఆత్మగౌరవానికి, జలవనరుల సౌకర్యానికి రాజకీయంగా – పాలనా పరంగా ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకొంటున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ మాండలికంలో కవితలు – కథలు ఆయా సంకలనాలు– సంపుటాలుగా వెలుడువతున్నాయి. ప్రాంతీయ అసమానతలు తొలిగిపోవడానికి ప్రజల బాధలను–గాథలను వారి వాడుక భాషలో – యాసలో వ్యక్తం చేయడం ఒక సాహిత్య పరిణామం. అయితే మాండలికాన్ని కృత్రిమంగా సందర్భరహితంగా ఉపయోగించినందువల్ల కవితారచన పేలవమై నిస్సారమై పోయింది. తెలంగాణ



తెలుగు మాత్రమే అచ్చమైన తెలుగు భాష అని మన తెలుగు భాషా పరిణామ క్రమాన్ని, చారిత్రికవికాసాన్ని నిరాకరిచడం అవివేకమైన చర్య. తెలుగు ప్రజల ఉమ్మడి సాహిత్య – సాంస్కృతిక వారసత్వం ఒక చారిత్రక సత్యమనే యథార్థాన్ని విస్మరించలేము.

ఈ దశలోనే ఒక మంచి పరిణామం – తెలంగాణ ప్రాంత సాహిత్య – సాంస్కృతిక పునర్వికాశ క్రమం వల్ల అనేక అంశాలు వెలుగుచూస్తున్నాయి. ఆయా దశల్లో వచ్చిన మన అత్యాధునిక తెలుగు కవితా పరిణామాలనేపథ్యంలో ఆలోచిస్తే – ప్రపంచంలోని ఏ భాషలోని కవిత్వానికైనా సమంగా దీటుగా – సగౌరవంగా మన కవిత్వం నిలిచిందనే వాస్తవాన్ని మరిచిపోలేము. ఇంగ్లీషు– హిందీలో వచ్చిన ఆయాభాషా కవిత్వాల అనువాదాలను చాలా కాలంగా చదువుతున్న అనుభవంతో నేను ఈ మాట చెబుతున్నాను.ఇక ప్రస్తుతం మన వర్తమానదశను నిర్మొగమాటంగా–విమర్శనాత్మకంగా అంచనా వేస్తే ఎదుట ఉన్న దృశ్యం–అస్థిరత్వం – కవులకెరీరిజం–ఆశ్రితపక్షపాతం–ముఠాతత్వం–నేలబారుగా వస్తున్న శుష్కమైన రచనలు – ఉద్యమాల పట్ల భ్రమ విచ్ఛిత్తి, అంతిమంగా ఖరీదైన అందమైన అట్టల వెనుక ఊరేగుతున్నాయి. అందువల్లనే ఈ అసంబద్ధమైన పదచిత్రాలను, పేలవమైన భావజాలాన్ని చూసి – ఇంతకు మన కవిత్వం దిశ ఏమిటి? అని కొందరు విమర్శకులు–పాఠకుల ప్రశ్నలను సంధిస్తున్నారు. ఈ ప్రశ్నలకు జవాబుగా మనం – గత దశాబ్ద కాలంలో వచ్చిన అసంఖ్యాక కవితా సంకలనాలను – వ్యక్తిగత సంపుటాలను పరిశీలించవచ్చు. మిత్రులు రామచంద్రమౌళి, దర్భశయనం, పాపినేని విడివిడిగా వార్షిక – కవితా సంకలనాలు వెలువరించి సమకాలీన కవిత్వానికి వేదికనిచ్చారు. జిల్లాలవారిగా సంకలనాలు వచ్చాయి. సాహితీ స్రవంతి తెలకపల్లి రవి సారథ్యంలో కొనసాగుతున్న 'జనకవనం' ఉద్యమస్ఫూర్తికి నిదర్శనం. వీరందరిని మనం మనసారా అభినందించవచ్చు. ఇంతకు ఈ కవితా సంపుటాలు – సంకలనాలు పుస్తకాల షాపుల్లో ఒక మూలన పడివున్నా కొందరు తెలుగు కవులు కీర్తి కాంక్షతో – కొంత నిష్కామకర్మతో ఆర్థికంగా నష్టపోయినా, వందలాది సంఖ్యలో తమ కవితా వ్యవసాయాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారు.మరో వైపు ఆత్మసంతృప్తితో పీఠికలు, పొగడ్తలు స్వాతిశయంతో విజృంభించే సరికి, ఈ నాటి కవిత్వాన్ని చివరికి ఆ కవులు మాత్రమే చదువుకుంటున్నారనేది మరో చేదు నిజం! ఇటీవల ఒక పాజిటివ్పరిణామాన్ని మనం గమనించవచ్చు ఇంట-ర్నెట్, ఫేస్ బుక్ ల ద్వారా వేలాదిమంది ఈ కవిత్వాన్ని పంచుకుంటున్నారనే వార్తను మనసారా ఆహ్వానిద్దాం. కవి సమ్మేళనాలు–సామూహిక పఠనాలు క్షీణించిన ఈ దశలో ఇదో శుభ పరిణామం. కవిత్వంలో ఎప్పుడైనా నూతన వ్యక్తీకరణ, భాషపై పట్టు కొత్త అనుభవాలతో వచ్చే ప్రతీకలు, నిజాయితీ, సరళత్వంతో పాటు కవుల జీవన నిబద్ధత – స్పష్టమైన సామాజిక అవగాహన – గాఢత ఉంటే తప్ప అంతరంగంలోని నిజం కవిత్వంగా వెల్లువెత్తదు. అలానే ఈ వర్తమాన కవితా పరిదృశ్యంలో ఇప్పుడు మహాకవులు – కవితా ప్రవక్తలనే వారు ఎవ్వరూ లేరు!! మరో వైపు వాగ్గేయకారులైన కవులు గద్దర్ గోరటివెంకన్న, అందెశ్రీ తదితరులు తమదైన శైలీ విన్యాసంతో ప్రజల్లో ఉన్నారు. కవిత్వం మెదడులో ఉన్నంతకాలం గర్భస్థశిశువే అని అంటున్న కొడవటిగంటి కుటుంబరావుగారు ఒక వాస్తవాన్ని విడమర్చి చెబుతున్నారు – "ప్రచురణ అయినప్పుడు అన్ని కవితలూ ఒక్కటే – వాటి జాత్య లక్షణాలు భిన్నం కావచ్చు గాక – కాని బయటికి వచ్చి, పుష్టి సంపాదించుకొని, పెరిగి పెద్దవై చరిత్ర ప్రసిద్ధాలవుతాయి. కొన్ని ఈసురోమంటూ జీవిస్తాయి. కొన్ని పురిట్లోనే సంధిగొట్టిపోవటమూ కద్దు" (జ్యోతి మాసపత్రిక జనవరి 1970) ఇక అంతిమంగా కాలం మాత్రం నిర్దయగా కవిత్వంలోని చెత్తా చెదారాన్ని ఊడ్చి పారేస్తూనే ఉంది. చక్కని చిక్కని ఉత్తమ కవిత్వాన్ని రాసే కవులను అక్కున చేర్చుకుంటున్నది! మనందరి అనుభవంలోకి వస్తున్న యథార్థమిది!

Matrimonial

Female 23 years, 5'8", B.Tech,. Civil, Senior Engineer, Hyderabad Metro Project, L&T. Future Plan - M.B.A/M.S in USA. Gotram – Lohitasya, Interests - Painting and Movies. Contact - apdm65@gmail.com



సాహిత్య భారతి, న్యూజెర్సీ

(మన పాట–మన మాట-మన పద్యం)

సాహిత్య భారతి వారి సమావేశం నవంబరు నెల 8 వ తారీఖున మధ్యాహ్నం సౌత్ ప్లెయిన్ ఫీల్డులో జరిగింది. ఈ సమావేశానికి దాదాపు ౩౦ మంది దాకా వచ్చారు. ఇండియా నుంచి వచ్చిన ప్రముఖ రచయిత్రి డా. ముక్తేవి భారతిగారు ఈ సమావేశానికి ప్రధానోపన్యాసకురాలు. సభ శ్రీమతి ప్రభా రఘునాథ్ గారి "కళల రాణి కల్యాణి వాణీ' అన్నకమ్మటి ప్రార్ధనా గీతంతో ప్రారంభమయింది. శ్రీమతి భావరాజు భారతి గారు స్వాగత వచనా ల పలికారు. అటుతరవాత వచ్చిన సభికుల స్వీయపరిచయాలు జరిగాయి. శ్రీమతి దశిక శ్యామలాదేవిగారు చదువుకునే రోజులలో తనకు గురువు గారైన డా. ముక్తేవి భారతిగారిని ముచ్చటైన మాటలతో సభకు పరిచయం చేశారు. అటు సంప్రదాయ సాహిత్యం లోను, ఇటు ఆధునిక సాహిత్యంలోను మంచి ప్రవేశం ఉన్న డా. ముక్తేవి భారతిగారు తెలుగు సాహిత్యంలో మొదటికధగా గురజాడ వారి 'దిద్దుబాటు' తో మొదలు పెట్టి పారిశ్రామికీకరణ, సాంఘిక, ఆర్ధిక పరిస్థితులు, ప్రపంచీకరణ, స్త్రీవాదంతో మొదలైన విషయాల తో బాటు, ఆధునికయుగ లక్షణాల పేరున సమాజంలో చోటు చేసుకున్న-జీవితంలో చేరవలసిన గమ్యాలు,సంపాదించవలసిన వస్తువులు,పిల్లలు, భర్త,భార్య ఎలా ఉండాలి, ఏం చెయ్యాలి' అంటూ జీవితంలో ప్రతివిషయాన్ని సాధించే బాధ్యత తమ భుజ స్కంధాల మీదే ఉందనుకుని ఉరకలు,పరుగులు వేసే వ్యక్తులు- వంటి విషయాలు, విశేషాలు,ఈ నాటి కధలలో ఎలా చోటు చేసుకున్నాయో ఉదాహరిస్తూ " సమకాలీన కధ - ధోరణులు " అన్న అంశం మీద ఉపన్యసించారు. అటు తరవాత 'తెలుగు సాహిత్యంలో స్త్రీపాత్రలు నాటి నుంచి నేటి వరకు' అన్న విషయం మీద మాట్లాడుతూ—మహాభారతంలో కుంతి,ద్రౌపదులతో ప్రారంభిం చి, ప్రబంధాలనుంచి వరూధిని, సత్యభామ, గిరికలను ఉదాహరణ గా తీసుకుని ప్రాచీనసాహిత్యంలో స్త్రీ పాత్రల చిత్రణ గురించి వివరిం చడం జరిగింది. ఆధునిక సాహిత్యంలో కన్యాశుల్కంలో అగ్నిహోత్రా వధానుల భార్య వెంకమ్మ పాత్రతో మొదలు పెట్టి ఈ నాటి ప్రముఖ రచయిత్రి ఓల్గా 'స్వేచ్ఛ' నవలలోని కధానాయిక దాకా విభిన్న మైన స్త్రీ పాత్రలను గురించి వివరిస్తూ,చక్కటి ఛలోక్తులతో సభికుల ను నవ్విస్తూ అందరినీ ఆకట్టుకునే విధంగా మాట్లాడారు. అటు తరవాత శ్రీమతి మనోహర బోగగారు ఈ నాడు వస్తున్న తెలుగు కధ, కవిత, వ్యాసం వీటిల్లో సాధ్యమైనంతవరకు ఇంగ్లీషు మాట లు, సంస్కృత సమాసాలు తొలగి, తేలికైన తెలుగు మాటలు చోటు చేసుకుంటే బాగుంటుందన్న తమ అభిప్రాయాన్ని అందరితో పంచుకుని, ఒక స్వీయకవితను కూడా వినిపించారు.

ముగింపుగా శ్రీమతి కాశీనాధుని రాధ గారు డా. ముక్తేవి భారతి గారికి, మనోహర గారికి,ఈ సభకు వసతి ఏర్పాటు చేసిన కొప్పురవూరి వంశీ గారికి,సభికులకి ధన్యవాదాలు తెలియజేసారు. సాహిత్యభారతి వారి తరువాతి కార్యక్రమం రాబోయే మార్చి నెలలో జరుగుతుంది.


**Mandaps by Dhoom**

**Contact**

*By Appointments Only*
**Office/Showroom Location:**
56 Ethel Rd. W., Suite #17
Piscataway, NJ 08854

*Ask for*
*Raj or Renuka*
*Phone: (732) 887-3231*
*Email: dhoom4all@gmail.com*

# తెలుగు సాహిత్యంలో స్త్రీ పాత్రలు  నాడు – నేడు

డా. ముక్తేవి భారతి, హైదరాబాదు (ఇండియా)

తెలుగు సాహిత్యంలో స్త్రీ పాత్రలు అనే అంశం తల్చుకుంటుంటే, అలనాడు నన్నయ చెప్పిన పద్యం గుర్తుకొస్తోంది. ఆకాశంలోని నక్షత్రాల్ని లెక్కించటం, సమస్త శాస్త్రాల సారాన్ని ఆసాంతం గ్రహించటం, భారతభారతీ సముద్రం ఈదటం ఎంతోకష్టం అని చెప్పినా, భారతానువాదాన్ని ప్రారంభించాడు నన్నయ. ఇంచు మించు అలాటిదే తెలుగు సాహిత్యంలో స్త్రీ పాత్రలు నాడు–నేడు అనే అంశం అయినా ప్రస్తావిస్తాను.

భారతంలో ఎన్నో విభిన్న మైన స్త్రీ పాత్రలున్నాయి. స్త్రీల మనస్తత్త్వానికి దగ్గరగా, అంతరంగతరంగాల్లా ఆయా స్త్రీ పాత్ర ల వ్యక్తిత్వాన్ని, అస్తిత్వాన్ని సాక్షాత్కరింప జేశారు మహాకవులు. భారతం అనగానే కుంతి, ద్రౌపది, గాంధారి, ఉలూచి, చిత్రాంగద, సుభద్ర ఇలా ఎందరో ఉన్నా, కుంతి,ద్రౌపది పాత్రల గురించి మాత్రమే ప్రస్తావించాలనుకుంటున్నాను.

ఒక మహారాజు కుమార్తె, యవ్వనవతి, సౌందర్యరాశి కుంతి. రాజాస్థానానికి ఎందరో మునీశ్వరులు రాజదర్శనార్థమై వస్తారు. అలా వచ్చిన దుర్వాస మహర్షి నుంచి ఒక వరం పొందింది కన్యగా ఉన్న కుంతి. ఆ తర్వాత కథ, కర్ణుని జననం అందరకి తెలిసిందే. కుంతి మనసు ఎలా వుంది? “ముని మంత్రం బొసంగనేల, ఒసగెబో, మార్తాండ మండలు నే రమ్మని కోరగనేల, కోరితినిబో, ఆతండు రానేల, వచ్చెను బో, పట్టి నొసంగనేల, అడుగంటెన్ కుంతి సౌభాగ్యముల్'- కుంతి సౌభాగ్యాలేవీ?” పాండురాజు భార్య అయినా, వరపుత్రుల పొందినా, శ్రీకృష్ణుని ఆదరాభిమానాలు పొందినా కుంతి సౌభాగ్యం అడుగంటి పోయిందిగా. తన కొడుకని తెలిసి, చెప్పుకోలేని దీనస్థితి ఏ మాతృమూర్తికీ శాపం కావద్దు. కానీ , ఎంత ఓర్పుతో మాతృత్వాన్ని అణిచిపెట్టుకుందో, పాపం ఆ తల్లి. చివరికి, యుద్ధరంగంలో కర్ణుడిశిబిరంలోకి వచ్చింది. ఇంక ఎప్పుడు చెప్పగలదు తను. గుండెపట్లు కదులుతున్నాయి. మహావీరుడు, తేజోరాశి తను కన్నకొడుకు కర్ణుడు ఎదురుగా ... ఊపిరి బిగపట్టి చెప్పాల్సినమాట చెప్పేసింది కుంతి. కానీ సూర్యవరప్రసాది కర్ణుడి పరిస్థితి ఏమిటి?ఎదురుగా కన్నతల్లి, కానీ తల్లిని మించి, తనకున్న కన్నతల్లి రాధ. “సూతుని చేతికిం దొరికి, సూత కళత్రము పాలు త్రావి, ఆసూతుని అన్నముం కుడిచి, సూత కులాంగనయందు నందన వ్రాతము గాంచి, నేడొక రాజకుమారుడనంచు పల్కగా, నా చేతము సమ్మతించునె, ఇసీ! ఎవ్వరేగతి సిగ్గుమాలినన్ “ – కర్ణుడి మాటలు గుండెని గుచ్చుకున్నా, తలదించుకు వెళ్లిపోయిన మాతృమూర్తి కుంతి.

**ద్రౌపది** అనగానే పాంచాలి, పంచభర్తృక అనే మాట వెంటనే స్ఫురిస్తుంది. ద్రౌపదిది ఎంత గొప్ప వ్యక్తిత్వం, ఎంత సహనం, ఎంత రాజకీయ చతురత, ఎంత వివేకం, ఎంత గొప్ప మాతృత్వం. అన్ని తెలుసుకుంటే కానీ ద్రౌపదిని అర్థం చేసుకోవటం సాధ్యం కాదు. అగ్నిజ్వాలలోంచి పుట్టిన ద్రౌపది, జీవితమంతా అగ్ని జ్వాలలు చుట్టుముడుతుంటే, ధైర్యంతో, పగతో ప్రతీకారంతో జీవితాన్ని నెగ్గుకొచ్చిన పరిపూర్ణ మహిళ ద్రౌపది. ద్రౌపది పడిన అవమానాలు, బాధలు, ఆమె మాటల్లో ఆమె కృష్ణునికి చెప్పుకున్నపుడే మనకి తెలుస్తుంది ఆమె ఏమిటో. “వరమున బుట్టితిన్, భారత వంశము జొచ్చితి, అందు పాండుభూవరునకు కోడలైతి, జనవంద్యుల పొందితి, నీతి విక్రమస్థిరులగు పుత్రులన్ బడసితిన్. సహజన్ముల ప్రాపు గాంచితిన్ సరసిజనాభ! ఇన్నిట ప్రశస్తికి నెక్కిన దాన నెంతయున్”. అంత ప్రశస్తి పొందిన ఆమెను, “ఒకండు, రాజసూయావభృథంబునందు శుచియై పెనుపొందిన వేణి బట్టి ఈ ఏవురు చూడగా సభకు నీడ్చె కులాంగన నిట్లొనర్తురే” – సభలో అవమానించిన వాడి పేరు ఉచ్చరించటం కూడా తనకి అవమానమే. ‘ఒకండు’ అది దుశ్శాసనుని గూర్చి. మరోమాట ‘ఈ ఏవురు చూడగా’ అంది పంచపాండవులను గూర్చి. మొత్తం సాహిత్యంలో ద్రౌపది లాంటి మరో స్త్రీ పాత్ర లేదంటే ఆశ్చర్యం కాదు. ద్రౌపది వ్యక్తిత్వం తెలియాలంటే ఉద్యోగపర్వం (మహాభారతంలో) చదవాలి. రాయబారఘట్టంలో శ్రీకృష్ణుడు అందరి అభిప్రాయాలు అడిగాడు ద్రౌపదినీ అడిగాడు. ఆమె కౌరవ సభలో కృష్ణుడు ఏమి మాట్లాడాలో చెప్పలేదు. మరి ఏం చెప్పింది? తన కేశపాశం చూపించింది. సభలో అవమానానికి గురైన అంశం శ్రీ కృష్ణునికి ప్రత్యక్షీకరించాలి. అది ద్రౌపది సమయస్ఫూర్తి, రాజకీయ చతురత, పౌరుషం, పగ, ప్రతీకారం.‘ద్రౌపది బంధురం బయిన క్రొమ్ముడి గ్రమ్మన విడ్చి,

వెంట్రుకల్ దావల చేత బూని, అసితచ్ఛవి బొల్చు మహా భుజంగము నా విలసిల్లి ప్రేలగ, మనంబున పొంగు విషాద రోషముల్ కోవగలేక దిగ్గన లేచి, ఆర్తయై ' జుట్టు ముడి విప్పి, తలవెంట్రుకలు చేత పట్టింది. అవి నల్లని త్రాచుపాములా కనిపిస్తున్నాయి. మనసులో విషాదము, రోషము రెండూ వున్నాయి. విషాదం ఆమె అవస్థ తల్చుకుంటూ, రోషము పగతీర్చుకొంటూ మనసు లోంచి పొంగుకొచ్చాయి. ద్రౌపది ఏడవలేదప్పుడు. అప్పుడు కావలసింది కార్యశూరత్వం. అందుకే , కృష్ణుని దృష్టి ఆ కేశపాశం నుంచి మరలిపోకూడదు. అందుకే "ఇవి దుస్ససేను వేళ్ళ తగిలి సగం తెగిపోగా మిగిలినవి – వీటిని రాయబార సమయంలో గుర్తు పెట్టుకో అంది. అంతే కాదు, యుద్ధరంగంలో దుశ్శాసనుని శరీరం ముక్కముక్కలయి గుర్తింప లేనట్టుగా చెల్లాచెదరైతే తప్ప ఈ అగ్ని చల్లారదు" అంది. అప్పుడు భీముని గదకి, అర్జునుని గాండివానికి సార్ధకత చేకురాలి. "రాజరాజు పీనుంగు కన్నార కానబడయ మైతి మేని కృష్ణ " అంది. – ద్రౌపది కృష్ణ రాయబార సందర్భంగా ఏమి కోరుకుంటోంది? సంధి, యుద్ధం – ఏది చెప్పక పోయినా తన మనసులో కోరిక మాత్రం కృష్ణునికి అర్ధ మయేలా చెప్పేసింది కదా! ద్రౌపది అనగానే పౌరుషం, కసి, పగ ఇలాటివే అనుకుంటే ద్రౌపది పాత్రకి న్యాయం చేయనట్టే. ద్రౌపది గొప్ప మాతృమూర్తి. అశ్వత్థామ ఉపపాండవుల శిరస్సుల ను ఖండించి పారిపోతుంటే , అర్జునుడు వెంటపడి, పట్టి తెచ్చి, ద్రౌపది ముందు నిలిపాడు. తల్లిగా గర్భ శోకంలో ఉన్న ద్రౌపది ఏం చెయ్యాలి? అశ్వత్థామను సంహరించమనాలి.కానీ ద్రౌపదిఏంచేసింది? ఎదురుగా అశ్వత్థామ– పుత్రశోకంతో ద్రౌపది. ఈ పిల్లలు ఏం చేసారు నిన్ను? తల వంచుకున్నాడు అశ్వత్థామ. "ఉద్రేకంబున రారు, శస్త్రధరులై యుద్ధావని లేరు, కించి ద్రోహంబు నీకు చేయరు, భద్రాకారుల, పిన్నపాపల, రణప్రౌఢక్రియాహీనులన్, నిద్రాసక్తుల సంహరింప అకటా ! నీ చేతులెట్లాడెనో ?" అశ్వత్థామ తలవంచుకుసే ఉన్నాడు. దుర్యోధనుడు తనకి స్వామి. స్వామిభక్తి చూపటానికి పసి పిల్లల్ని చంపానా? అపాండవం చేస్తానని " అశ్వత్థామ మనసులో పశ్చాత్తాపం కదులుతోంది. ద్రౌపది కళ్ళముందు కృపి, అశ్వత్థామ తల్లి కదులుతోంది. ఐదుగురు పిల్లల్ని పోగొట్టుకున్న తన గర్భ శోకం లాటిదే కదా, వీడిని చంపితే ఆతల్లికి కలిగేది? ద్రౌపది కన్నా ఆదర్శ మాతృమూర్తి పాత్రని చూడ గలమా?' ఈ ద్రౌపది వెర్రిది, నా పిడికిటి పోటునన్ శిరము భిన్నము చేసెద" అన్నాడు భీముడు. కానీ మాతృమూర్తి ద్రౌపది క్షమించేసింది. ద్రౌపది పరిపూర్ణ మహిళ ఎప్పటికీ.

మన సాహిత్యంలో స్త్రీ పాత్రల్లో విలక్షణత కనబరుస్తూనే, ప్రభంధ కవులు ప్రబంధ నాయికల్ని తీర్చిదిద్దిన విధంలో ఒక ప్రత్యేకత గోచరిస్తుంది. ఒకామె గంధర్వ కాంత , మరొకామె వీరశృంగార రసస్ఫూర్తి,మహారాణి, మరొకామె యవ్వనోద్రేకంతో ప్రియుని కై పరితపించే విరహిణి. మరొకామె ఇల్లాలై,భర్తను దారికి ఎలా తేగలనా అనే ఆవేదన చెందే ఆమె. ఇలా ప్రబంధాలు శృంగార ప్రబంధాలే కాక, శృంగారం, వీరం, కరుణ మొదలైన రసాలలో ఒదిగి పోయిన స్త్రీ పాత్రలను సాక్షాత్కరింప జేశారు కవులు. అల్లసాని పెద్దన, ఆంధ్రకవితా పితామహుడు రచించిన తెలుగు తొలి ప్రబంధం మనుచరిత్ర. మనుచరిత్ర అనగానే వరూధిని ప్రవరాఖ్యులు అని వెంటనే చెప్పి, మనుచరిత్ర గొప్ప శృంగార ప్రబంధం అనటం ఉంది. ఇది శృంగార ప్రబంధమే కాని, శృంగార ప్రబంధం మాత్రమే కాదు. సాంఘిక స్థితిగతులు చాలా స్పష్టంగా కనిపిస్తాయి.

వరూధిని పాత్ర సృష్టి గురించి ఆలోచిస్తే, ఆమె విధివంచిత. ఆమె గంధర్వకాంత. కామశాస్త్రోపాధ్యాయిని. ప్రవరుడు 'అలేఖ్య తనూవిలాసుడు" కథ అందరికి తెలిసిందే. వరూధిని పాత్రలో ప్రత్యేకత ఏమిటి?"ఎక్కడి వాడొ యక్షతనయేందు జయంత కంతులన్ చక్కదనంబునన్ గెలువజాలిన వాడు, మహీసు రాన్వయంబెక్కడ, ఈ తనూవిభవమెక్కడ" అంటూ చూడగానే ఆ సౌందర్యానికి ముగ్దురాలయి పోయింది వరూధిని. దోవ తప్పిన ప్రవరుడు, 'ఎవ్వతె వీవు భీత హరిణేక్షణ' అని దోవ తప్పాను, దారి చూపించు నీకు శుభమవుతుందన్నాడు. దారి చూపించదా వరూధిని. 'ఇంతలు కన్నులుండ తెరువెవ్వరి వేడెదు భూసురేంద్ర 'అని అయినా వచ్చిన దారి తెలియదా, ఒంటరిగా వున్న ఆడదాన్ని పలకరించాలని కాదా అని కవ్వించింది. 'తుచ్ఛసుఖముల్ మీసాలపై తేనియల్' అన్నాడు. కానీ వరూధిని అతన్ని పోనివ్వ దల్చుకోలేదు. ప్రవరుడు ఆమె తన మీద పడబోతుంటే తోసేసాడు. వరూధినికి ఇదోవంక దొరికింది. కన్నీళ్ళతో కట్టిపడేయాలనుకుంది. వరూధిని శృంగారనాయిక అనటానికి ఇవన్ని దోహదం చేసాయి.

# Plot for Sale in Sainikpuri – Hyderabad (Telangana)



1000 plus sq yds plot for sale in Sainikpuri, Army officers society, Secunderabad. Well maintained, green surroundings, calm and serene atmosphere. Society does not allow flats to be constructed. East facing, perfect vaastu plot. Expecting Rs 32000 per sq yard. Looking for a hassle free transaction with NRIs who can pay in bank cheque in Indian Rupees.

Plot has 25 year old house which can be renovated or demolished for new construction. Army society manages water supply. Basic electrical and plumbing maintenance provided by society along with security guard for lane. Society club has gym, swimming pool. Parks, green and clean areas available for walkers, joggers. All independent houses owned by Defence personnel as well as respected civilians.

Area close to Neredmet, Trimulgherry, two golf courses. Self contained locality with all shopping, medical and entertainment facilities available in adjacent fully developed AS Rao nagar.

Interested buyers can email us at sainikpuriplot@gmail.com.

'పాటునకింతులోర్తురె కృపారహితాత్మక, ఈవు త్రోవ,యిచ్చోట భవన్నఖాంకురము నోకె కనుంగొను మంచు చూపి, అప్పాటలగంధి వేదన నెపంబిడి ఏడ్చె కల స్వనంబుతో మీటిన విచ్చు గుబ్బచనుమిట్టల అశ్రులు చిందువందగాన్ ' – మధురమైన గొంతుతో ఏడ్చింది. వక్షోజాల పైనుంచి కన్నీళ్ళు జారిపడ్డాయి. పాపం, వరూధిని. అందుకే ఆమె విధివంచిత అన్నాను. ప్రవరుడు అగ్నిహోత్రుడిని ప్రార్థించి వెళ్ళిపోయాడు. మాయా ప్రవరుడు వరూధినితో సంగమించాడు. స్వరోచి పుట్టాడు. ఈ ప్రభంధం పేరు 'స్వారోచిష మనుసంభవం' మొత్తం ప్రబంధంలో వరూధినికి స్వరోచి తను వరించిన ప్రవరుని కొడుకు కాదని తెలియదు కదా! ఈ మనుచరిత్రలో, వరూధిని ఎంత శృంగార నాయిక అనుకుంటామో, ఆమెపై అంత జాలి, ఆ పాత్ర పై ఆవేదన కలగక మానదు.

మన ప్రబంధాలలో గొప్ప ప్రబంధం పారిజాతాపహరణం ముక్కు తిమ్మనార్యు ముద్దు పలుకు అది. సత్యభామ శృంగార నాయిక ఈప్రబంధంలో పారిజాతపుష్పం కోసం సత్యభామ అలిగింది. అంటే ఆశ్చర్యమే కదా! ఇది కేవలం సవతి మాత్సర్యం. 'ఏమేమీ , కలహాసనుండచటికై ఏతెంచెనా, ఏమాడెను చెప్పవే ' అని దాసిని కోరింది. ' అమ్మా ! ఈ పారిజాతం ధరిస్తే తక్కిన వారంతా పాదాక్రాంతులు అవుతారుటమ్మా ' అంది దాసి. 'ఇంకేముందీ! రుక్మిణికి ఈపారిజాతాన్ని కృష్ణుడివ్వటం తనని అవమానపరచటం అనుకున్న సత్యభామ, కృష్ణుని, 'జలజాతాసన వాసవాది సురపూజా భాజనంబై తలిర్చు లతాంతాయుధు కన్నతండ్రి శిరమచ్చో! వామ పాదంబునన్ తొలగం దోచె లతాంగి' – శ్రీకృష్ణుని శిరసును తోసింది అంటే తన్నింది. ఎంత అహంకారి సత్యభామ! ఆమెకి కోపం కృష్ణుని పైనా, నారదుని పైనా, రుక్మిణి పైనా. ఈ పాత్రని అర్థం చేసుకోవటం తేలిక కాదు. చెలికత్తె ద్వారా రుక్మిణీ కృష్ణుల పారిజాత విశేషాలు ఉత్సాహంగా వినే సామాన్యమైన ఇల్లాలిలా కనిపిస్తుందొకసారి సత్యభామ. మరోసారి ఇదో పెద్ద అవమానంగా భావించి ఆవేదనతో క్రుంగిపోయే అభిమానవతిగా కనిపిస్తుంది. మరోసారి కృష్ణుని సత్యాపతిగా చేసి, హావభావ చేష్టలతో, శృంగారరసాన్ని ఒలకపోస్తూ, భర్తను కొంగుకు కట్టేసుకున్న శృంగారనాయికగా కనుపిస్తుంది. మరోసారి మొండిపట్టుదల, అహంకారం, అసూయలకు ప్రతీకగా ఆ పాత్ర కనిపించి, ఇంద్రలోకం నుంచి పారిజాత వృక్షాన్ని పెకలింపచేసి, పెరటిదొడ్లో నాటుకున్న ధీరవనితలా కనిపిస్తుంది సత్యభామ. కానీ, అంత వీరవనిత సవతి పై అసూయతో ఎడతెగని కన్నీళ్ళు పెట్టుకుని విలపించింది కదా ! 'ఈసున పుట్టి డెందమున హెచ్చిన శోకదవానలంబుచే గాసిలి ఏడ్చే ప్రాణవిభు కట్టెదుట లలితాంగి, పంకజ శ్రీసఖమైన మోముపయి చేలచెరంగిడి, బాలపల్లవగ్రాస కషాయకంఠ కలకంఠ వధూకలకాకలీధ్వనిన్' - ఇంత గొప్పనాయికచేత అందరిలా ఏడ్పించటం తగదని ప్రబంధకవి అనుకున్నాడు. 'కలకంఠవధూ' ఆడకోయిలలాగ, అది కూడా లేత మామిడి చిగుళ్ళు తిని, వగరైన గొంతుతో కోయిల కూస్తుంటే ఎంతో మధురంగా ఉన్నట్టుగా, ఈ ప్రబంధనాయిక ఏడుపు మధురంగా వుందని వర్ణించాడు. ఈ ప్రబంధకవి, అరణపు కవి కనుక ప్రబంధ పాత్రలో కూడా ఏడుపులో కూడా మధురత్వం జోడించి, తన విశ్వాసాన్ని చాటుకున్నాడనుకుందాం మరి.

ప్రబంధ నాయికలలో విరహిణి పాత్ర ధరించింది గిరిక. రామరాజభూషణుడు రచించిన అద్భుతమైన ప్రబంధం వసుచరిత్రలో శుక్తిమతీ-కోలాహలుల కథ, గిరికా-వసురాజుల కథ ముఖ్యమైనవి. గిరిక ముగ్ధ. వసురాజు గురించి వింది. మణిభవనంలో వసురాజును చూసింది. గిరిక వసురాజుల విరహం ప్రబంధంలో ప్రధాన పాత్ర పోషించింది. ఇంతకుముందు, వరూధిని ఏదో వంకతో ఏడ్చింది, సత్యభామ అసూయతో ఏడ్చింది. కాని గిరిక విరహిణిగా విలపించింది. మనస్ఫూర్తిగా వసురాజును ప్రేమించింది. ఆ రాజు ఎడబాటు భరించలేకపోయింది. ఆ విరహిణి చంద్రుణ్ణి నిందించింది. చంద్రుడు, వసంతుడు మన్మధుడు వీళ్ళు విరహిణులను చాలా వేధించి ఆనందిస్తారని ప్రబంధ కవులు రాస్తారు. అయితే ఈ పాత్రలను తీర్చి దిద్దేటపుడు కవులు ఆ స్త్రీ పాత్రల వ్యక్తిత్వాలను, మనస్తత్త్వాలను దృష్టిలోపెట్టుకునే రచించారు. గిరికావిలాపం ఎంతో సుప్రసిద్ధమైంది. అంటే కన్నీళ్ళు ఆడవాళ్ళకి ఆయుధాల్లా పనికొస్తాయా?శరీరానికి దెబ్బలేకుండా మనసుని కదిలించేస్తాయా. గిరిక శుక్తిమతీ కోలాహలుల గారాల పట్టి, అపురూప సౌందర్యరాశి, యవ్వనవతి. తండ్రి కట్టించిన మణిభవనంలో వీణాలాపన చేసుకునే గాయని. మరి గిరిక విరహంతో ఏడిస్తే, ఏదో ప్రత్యేకత చెప్పాలికదా. పైగా, కోలాహలుడు గొప్పరాజు. వసురాజు గొప్ప

రాజు. ఓ రాజు గారాలపట్టి , మరో రాజు ప్రియురాలు, పైగా ఐశ్వర్య వంతురాలు ఏడ్చిందిఅంటే చాలదనుకున్నాడు ఆపాత్రకి. మెరుగులు దిద్దాడు. వీణ మీటించాడు కవి ఆ పాత్రతో. 'ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల డాయం లేక రాకాసుధా రాజశ్రీ సఖమైన మోమున పటాగ్రం బొత్తి, ఎల్గెత్తి ఆ రాజీవానన ఏడ్చే, కిన్నెరవధూ కాంభోజీ మేళవిపంచికా రవసుధాపూరంబు తోరంబుగాన్' గిరిక ముఖాన మేలిముసుగుకప్పుకుని, పెద్దగా గొంతు పెంచి విలపి స్తుంటే, ఎంతో మధురంగా వుంది. ఎంత మధురంగా ఉందంటే కిన్నెరస్త్రీలు కాంభోజిరాగంలో వీణ వాయిస్తున్నంత మధురంగా ఉంది. ఈ మాధుర్యం తెలియాలంటే ప్రబంధకవికి వీణావాదన తెలియాలి, ప్రబంధ నాయిక వీణ వాయించాలి కదా! (ఇంకా వుంది




CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more

## తొమ్మిదవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు

**వంగూరి ఫౌండేషన్ , స్టాఫర్డ్ (టెక్సాస్ )**

ఉత్తర అమెరికా ఖండం నుండి మొట్ట మొదటి తెలుగు కథ 1964 లో అప్పటి ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురించబడి యాభైసంవత్సరాలు గడిచిన సందర్భంగా, **ఉత్తర అమెరికాలో తెలుగు సాహిత్య ప్రారంభానికి అదే తొలి అడుగుగా గుర్తిస్తూ ఉత్తర అమెరికా తెలుగు కథ స్వర్ణోత్సవా లు ప్రధాన అంశంగా హ్యూస్టన్ మహా నగరంలో అక్టోబర్ 25 -26, 2014 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించబడిన "తొమ్మిదవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు" దిగ్విజయంగా ముగిసింది.**

**వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ఈ సాహితీ సదస్సుకు హ్యూస్టన్ సాహితీ లోకం బృందం ప్రధాన నిర్వాహకులుగా వ్యవహరించగా స్థానిక తెలుగు సాంస్కృతిక సమితి (మారుతి రెడ్డి) తగిన సహాయం అందించారు.** తెలుగు నాట వర్తమాన రాజకీయ వాతావరణంలో "ప్రపంచభాషగా పురోగమించు, లేదా స్థానికంగానే ఉండి పోయి క్షీణించు" అనే సందేశంతో వంగూరి చిట్టెన్ రాజు సదస్సు ఆశయాల వివరణతో మొదటి రోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి పన్నెండు గంటల వరకూ ఎంతో వైభవంగా జరిగిన ప్రారంభ సభలో ప్రధానోపన్యాసం చేస్తూ "అమెరికా తెలుగు కథ స్వర్ణోత్సవాలు జరుగుతున్న ఈ రోజు తెలుగు సాహిత్య చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడు తుంది" అని డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ సదస్సును అమెరికాలో భారతదేశ కాన్సల్ జనరల్ గౌ. పి. హరీష్ ప్రారంభించగా, ఆహ్వానిత అతిథులుగా వచ్చిన ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి (గుంటూరు దళిత విశ్వ విద్యాలయ ఉప కులపతి) తన ఆధ్వర్యంలో అమెరికా తెలుగు కథ పై నాగార్జున యూనివర్సిటీ లో అమెరికా తెలుగు కథ మీద తన్నీరు కళ్యాణ్ కుమార్ చేసిన డాక్టరేట్ పట్టా గురించి ప్రస్తావించి, ఈ సదస్సు ప్రధానాంశం అయిన అమెరికా తెలుగు కథ యాభై ఏళ్ల ప్రస్థానంపై ఎంతో విశిష్టమైన కీలకోపన్యాసం చేశారు. ప్రత్యేక ఆహ్వానితులైన డా. ముక్తేవి భారతి (హైదరాబాద్), సుప్రసిద్ధ కవి డా. పాపినేని శివశంకర్ (గుంటూరు] తమ సాహిత్య ప్రసంగాలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. తరువాత జరిగిన "సదస్సు అంకిత సభ" లో ఉత్తర అమెరికాలో తెలుగు సాహిత్యం ఆవిర్భ వించిన 1964 నుండి 1974 వరకూ వెలువడిన మొట్టమొదటి తెలుగు కథ, పత్రికల కాపీలని తెరపై ప్రదర్శించి తొలి దశకం చరిత్రను సమీక్షించి ఉత్తర అమెరికా తొలి కథకులు స్వర్గీయ పులిగండ్ల మల్లికార్జునరావుగారి కుటుంబాన్ని (ఎడ్మంటన్ (కెనడా), అమెరికా తొలి కవి & తొలి తెలుగు పత్రిక సంస్థాపకులు స్వర్గీయ పెమ్మరాజు వేణుగోపాల రావు గారి కుటుంబాన్ని (అట్లాంటా&పోర్ట్ లాండ్) ఘనంగా సత్కరించారు. ప్రత్యేక అంశాలుగా డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ నూతన రచన "నరేంద్ర మోదీ – ఒక పరిచయం", ఆచార్య కృపాచారి నూతన ప్రచురణ "ప్రాణహిత" కథా సంపుటి ఆవిష్కరించబడ్డాయి. 94 ఏళ్ల వయసులో సుప్రసిద్ధ జానపద గాయని "కళా ప్రపూర్ణ" డా. ఎ. అనసూయా దేవి గారు సభాధ్యక్షులుగా ఆశీస్సులు అందించగా ఈ ప్రారంభ సభా కార్యక్రమాన్ని శ్రీ వంగూరి చిట్టెన్ రాజు సహజసిద్ధమైన హాస్య చతురతతో సమర్థవంతంగా నిర్వహించారు.

మధ్యాహ్న భోజన విరామం తరువాత వంగూరి చిట్టెన్ రాజు & తనీరు కళ్యాణ్ కుమార్ రచించిన అమెరికా కథా సాహిత్యం – ఒక సమగ్ర పరిశీలన , అమెరికా తెలుగు కథానిక -12 వ సంకలనం (శాయి రాచకొండ& వంగూరి సంపాదకులు), పెమ్మరాజు వేణు గోపాలరావు కవితా సమాహారం "ఆత్మార్పణ" (విన్నకోట రవిశంకర్ సంపాదకులు), కోసూరి ఉమా భారతి నవల "ఎగిరే పావురమా", అపర్ణ మునుకుట్ల గునుపూడి కథా సంపుటి "ఘర్షణ", (వంగూరి ఫౌండేషన్ ప్రత్యేక ప్రచురణలు) & ఉమా పోచంపల్లి గారి "A few poems from my heart" గ్రంథం ఆవిష్కరించబడ్డాయి.

మొదటి రోజు కార్యక్రమాలకి పరాకాష్టగా అమెరికా తొలి కథకులు శ్రీమతి చెరుకూరి రమాదేవి, డా. వేమూరి వేంకటేశ్వర రావు, హైదరాబాద్ నుంచి వచ్చిన డా. ముక్తేవి భారతి గారికి

జీవిత కాల పురస్కార మహాసభ ఎంతో వైభవంగా జరిగింది. తదనంతరం సత్యభామ పప్పు, రామ్ చెరువు, తదితరు ల ఆధ్వర్యంలో స్థానిక "స్వర మాధురి" చిన్నారులు చక్కటి సంగీత విభావరి తో అందరినీ అలరించారు. ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఆరు గంటల దాకా జరిగిన ఈ రెండు రోజుల అద్వితీయ సాహితీ సదస్సులో శాయి రాచకొండ, చిలుకూరి సత్యదేవ్, తదితరులు నిర్వహించిన ఆరు సాహిత్య ప్రసంగ వేదికలలో భారతదేశం నుంచి వచ్చిన ముక్తేవి భారతి, పాపినేని శివశంకర్, ఆచార్య కృపాచారి, ఆకెళ్ళ రాఘవేంద్ర, జి. భగీరథ, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన సారధి మోటమర్రి, అమెరికాలో అనేక నగరాల నుంచి వచ్చిన ఆహ్వానిత సాహితీవేత్తలు చెరుకూరి రమాదేవి, కిరణ్ ప్రభ, వేమూరి వేంకటేశ్వర రావు, విన్నకోట రవిశంకర్, ఎస్. నారాయణస్వామి, గొర్తి బ్రహ్మానందం, కల్పన రెంటాల, చంద్ర కన్నెగంటి, అఫ్సర్, యడవల్లి రమణ మూర్తి, శొంఠి శారదా పూర్ణ, శ్రీ బసబత్తిన మొదలైన వారు విభిన్న అంశాలపై సాధికారంగా అత్యంత ఆసక్తికరమైన ప్రసంగాలు చేయగా ఫ్రాన్స్ నుంచి వచ్చిన డేనియల్ నేజేర్స్ అచ్చ తెలుగులో మాట్లాడి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. స్వీయ రచనా విభాగంలో యువకవి శరత్ సూరంపూడి కవితలు అందరినీ ఆకట్టుకున్నాయి.

"తెలుగు భాష –ప్రపంచ భాష" అనే అంశంపై ఎంతో కీలకమైన చర్చావేదికలో ఎంతో మంది తమ విలువైన అభిప్రాయాలని వెలిబుచ్చారు. ఆఖరి అంశంగా *"తెలుగు ప్రాంతం ప్రస్తుతం రెండు రాష్ట్రాలుగా విడిపోయిన సందర్భంలో అనేక రాజకీయ, ఆర్థిక వత్తిడుల ప్రభావంలో మెరుగుపడడానికి బదులు ఈ రెండు ప్రభుత్వాల నిరాసక్తత, నిర్లక్ష్యం మరింత పెరిగి తెలుగు భాషా, సాహిత్యాలు రెండిటికీ చెడ్డ రోజులు వచ్చేయి. పూర్తిగా క్షీణించే పెను ప్రమాదం పొంచి ఉంది. ప్రాచీన, ఆధునిక సాహిత్యాలపై ఉన్నత స్థాయి పరిశోధనలు, ఇతర భాషా శాస్త్రవేత్తలకు తెలుగు భాషా సాహిత్యాలపై శాస్త్రీయ అవగాహన, నూతన సాహిత్యం వెలువడడానికి అనువైన వాతావరణం మొదలైన అత్యవసరమైన, బలమైన పునాదులు విశ్వవిద్యాలయాలలో తెలుగు పరిశోధనా పీఠాలను నెలకొల్పుకుని తెలుగు భాషాసాహిత్యాలను ద్వారా అమెరికాలోనూ, ఇతర దేశాలలోనూ ఉన్న మనమే కాపాడుకో వలసిన సమయం ఆసన్నమయింది అని ఈ సదస్సు భావిస్తోంది."* అనే సదస్సు తీర్మానాన్ని వంగూరి చిట్టెన్ రాజు ప్రవేశ పెట్టగా ఆ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. మొదటి రోజు "మా తెలుగు తల్లికి ", రెండవ రోజు "జయ జయ ప్రియ భారత" ప్రార్థనా గీతాలు అత్యంత శ్రావ్యంగా, స్వచ్ఛమైన ఉచ్చారణతో సభా ప్రారంభం చేసిన ఏడేళ్ళ చిన్నారులు లాస్య ధూళిపాళ, అలకనంద నూతలపాటి ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఎంతో ఆత్మీయంగా, నిజమైన సాహిత్యాభిలాషతో, తపనతో అమెరికా తెలుగు కథా, సాహిత్యాల స్వర్ణోత్సవాలను జరుపుకుంటూ చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ సదస్సు ప్రధాన నిర్వాహకులుగా అహర్నిశలూ శ్రమించిన శాయి & లలిత రాచకొండ, చిలుకూరి సత్యదేవ్, రామ్మోహన్ చెరువు, శారద ఆకునూరి, సత్యభామ పప్పు, రవి పొన్నపల్లి, నూతలపాటి వెంకటేష్ & జ్యోత్స్న, రాజ్ పసల, సీతారామ్ అయ్యగారి, కృష్ణ కీర్తి, మధు పెమ్మరాజు, కలగా రాజరాజేశ్వరి, మాలా రావు, శర్మ నూతలపాటి మొదలైన వారు అందరి ప్రశంసలూ అందుకున్నారు. ఈ సదస్సు ఫోటోలు ఈ క్రింది లంకె లో చూడవచ్చును. వివరాలకు వంగూరి ఫౌండేషన్ వారి ఆన్-లైన్ బ్లాగ్ చూడండి

http://vangurifoundation.blogspot.com/.

మీరు ఇది ఆన్ లైన్ లో చూస్తూంటే ఈ క్రింది లింకులు నొక్కండి.

ప్రారంభ సభ   మొదటి రోజు:   రెండవ రోజు:   టీవీ 9

గూగుల్ లో కానీ, యు ట్యూబ్ లో "9th Sadassu" అని కొడితే ఇంచుమించు అన్ని వీడియోలూ చూడవచ్చును. ఉదాహరణకి ప్రారంభ సభ ఈ లంకె లో చూడవచ్చును. సదస్సు రెండు రోజులూ సవ్యసాచిలా ఒక చేత్తో విడియో, మరో చేత్తో ఫోటోలు తీసి, రాత్రి ఇంటికెళ్ళి అన్నీ కంప్యూటర్ లోకి, ఇంటర్నెట్ లోకి ఎక్కించి ఈ సదస్సుని చరిత్ర పుటల్లో యదాతథంగా నిక్షేపితం చేసిన రఘు ధూళిపాళకి అందరం ఋణపడి ఉన్నాం.


... YOUR JEWELER FOR EXQUISITE DESIGNS ...
... HALLMARK JEWELLERY ...
... BEST IN QUALITY AND PRICES ...
... EXCELLENT CUSTOMER SERVICE ...
... WE BUY AND EXCHANGE OLD GOLD ...
... WE BUY AND SELL 24K GOLD AND SILVER BARS / COINS ...
Swarna Jewels
Quality, our Tradition
2101 STREET ROAD BENSALEM PA 19020
WWW.SWARNAJEWELS.NET
PH: (215)-633-0708
TIMINGS:
11:30 AM – 7:30 PM
TUESDAY CLOSED
For more details, contact store.

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Vamsi Koppuravuri**
**1 Newburgh Drive, Edison, NJ - 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

****************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time